ప్రజాశక్తి
బుధవారం 22 ఫిబ్రవరి 2023
5
కర్నూలు

సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా మేనేజర్ రమేష్

ఇంటికొకరు..!

- ఎక్కడ చూసినా వృద్ధులు, చిన్నారులే
- వలసలతో మారుతున్న పల్లె సిత్రాలు

బోసిపోయి దర్శనమిస్తున్న దుద్ది ఎస్సీ కాలనీ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పల్లెటూర్లలో పల్లె సిత్రాలు మారుతున్నాయి. వలసలతో ఆదోని డివిజన్‌లో ఏ గ్రామంలో చూసినా ఇంటికి ఒకరు, ఇద్దరు మాత్రమే కనిపిస్తున్నారు. కుటుంబ సభ్యుల్లో చాలా మంది వలస వెళ్లగా ఇంటి దగ్గర వృద్ధులు, చిన్నారులే ఉంటున్నారు. వలసలతో చాలా గ్రామాలు బోసిపోయి కనిపిస్తున్నాయి...

గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అంటారు. పల్లె అంటే అక్కడ ప్రజల మధ్య వాతావరణం బంధాలతో కూడి ఉంటుంది. అక్కా..చెల్లి..మామ..వదిన..అన్న..అంటూ ఇరుగు పొరుగు వారిని పిలుచుకుంటుంటారు. అలాంటి గ్రామాలు వలసలతో బోసిపోయి కనిపిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకూ 40 వేల మంది వరకు బతుకు కోసం వలస బాట పట్టారు. కోసిగి, ఎమ్మిగనూరు, నందవరం, హొళగుంద, పెద్దకడబూరు మండలాల నుంచి పట్నాలకు తరలి వెళ్లారు. ఒక్క కోసిగి మండలంలోనే 15 వేల మంది వలస వెళ్లారు. ఆ మండలంలోని దుద్ది, చింత కుంట, కామన్‌దొడ్డి, పల్లెపాడుతో మొత్తం 15 గ్రామాల నుంచి ఊర్లు వదిలి పట్నాలకు తరలివెళ్లారు. ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల, కలగట్ల, సొగనూరు, కందనాతి, కోటగల్లు, దేవిబెట్ట, దైవందిన్నె, ఏనుగుబాల, పెసలదిన్నె గ్రామాల నుంచి ఇప్పటి వరకూ 5 వేల మంది వలస వెళ్లారు. నందవరం మండలంలోని కనకవీడు, నందవరం, మాచాపురం, పులిచింత, పొనకలదిన్నె, సామలగూడూరు, మిట్టసోమాపురం

గ్రామాల నుంచి ఇప్పటి వరకూ 4 వేల మంది వెళ్లారు. హొళగుంద మండలంలోని గజ్జహళ్లి, వందవాగలి, నెరణికి, హొళగుంద, హెబ్బటం గ్రామాల నుంచి వెయ్యి మంది పని కోసం వలస వెళ్లారు. పెద్ద కడబూరు మండలంలోనూ అదే పరిస్థితి నెలకొంది. చిన్న తుంబలం, కల్లుకుంట, పెద్ద కడబూరు, చిన్న కడబూరు, జాలవాడి, కంబలదిన్నె, నాగలాపురం, రంగాపురం, పులికనుమ నుంచి ఇప్పటి వరకూ రెండు వేల మంది వలస బాట పట్టారు. కుటుంబంలో పని చేయగలిగిన వారంతా వలస వెళ్లగా వృద్ధులు, చిన్నారులు మాత్రమే గ్రామాల్లో ఉంటున్నారు. దీంతో గ్రామాలన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి.

"ఈ చిత్రంలో కనిపిస్తు ఈమె పేరు ఈరమ్మ. ఆమెది కోసిగి మండలం చింతకుంట గ్రామం. కుమారుడు, కోడలు తెలంగాణకు పత్తి విడిపించేందుకు వలస వెళ్లారు. దీంతో ఆమె ఇంటి వద్ద ఉంటూ నాలుగో తరగతి చదివే మనువడిని చూసుకుంటోంది."

"ఇక్కడ ఇంటి దగ్గర ఒంటరిగా కూర్చున్న ఈమె పేరు మార్తమ్మ. ఈమెది కోసిగి మండలం దుద్ది గ్రామం. ఐదు మంది కొడుకులు, నలుగురు కోడళ్లు, పిల్లలతో సహా మొత్తం 15 మంది బొంబాయికి వలస వెళ్లారు. దీంతో ఈమె మాత్రమే ఇంటి దగ్గర ఉంటోంది."

బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సేవలు ప్రారంభం

భారత్ ఫైబర్ ఇంటర్నెట్ ద్వారా టివి చానళ్లు..!

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ , సిటీ ఆన్‌లైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ (ఉల్కా టీవీ) సౌజన్యంతో సంయుక్తంగా కొత్తగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ (ఐపిటివి) సేవలను ప్రారంభించింది. మంగళవారం శ్రీనివాస నగర్ లోని స్థానిక బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సర్వీసులను ఉల్కా టివి ప్రతినిధులతో కలిసి కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి.రమేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐపిటివి సర్వీసులు అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రస్తుత ఎఫ్‌టిటిహెచ్ వినియోగదారులతోపాటు, కొత్తగా కనెక్షన్ తీసుకునే వారికి తమ ఫ్రాంఛైజీ (టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్) ద్వారా జిల్లా వ్యాప్తంగా అంది స్తామన్నారు. ఈ ఐపిటివి సేవల ద్వారా సుమారు 600కు పైగా టీవీ చానళ్లను వ్యాల్యూ ఆడెడ్ సర్వీసులుగా ప్రస్తుతం అందిస్తున్న బిఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ ఇంటర్నెట్ ద్వారా 30 ఎంబిబిఎస్ నుంచి 300 ఎంబిబిఎస్ వరకు అత్యధిక స్పీడుతో ఇంటర్నెట్ సేవలను , ఇంటికి వైఫై, అపరిమితమైన వాయిస్ కాలింగ్ , ఓటిటిలతో కలిపి అందిస్తామని తెలిపారు. ఐపిటివి సేవల ద్వారా బిఎస్ఎన్ఎల్ అందించే టెలికాం సేవల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. రికార్డెడ్ ప్రోగ్రామ్స్ మంచిగా ఉండడం చేత టివిలో చిత్రాలు అందమైన రంగులలో స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. వాతావరణం సరిగా లేక పోతే టీవీలో చిత్రాలు సరిగా కనిపించకపోవడం లాంటి సమస్యలు ఉండవని తెలిపారు. వైఫై ద్వారా సినిమాలను చూడవచ్చన్నారు. కనెక్షన్ ఉన్నటువంటి ప్రతి వినియోగదారుడు మొబైల్ ద్వారా కూడా టివిని చూసుకోవచ్చని స్పష్టం చేశారు. బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సర్వీసు ప్యాకేజీల గురించి వివరించారు. ఐపిటివి సర్వీసులు అన్ని ప్రముఖ తెలుగు ఉచితం చ పెయిడ్ చానల్స్ ఎస్డి , హెచ్డీ టెక్నాలజీ తో వివిధ ప్యాక్‌ల రూపంలో లభ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా డిజిఎం ఎల్ .సుధాకర్ బాబు, డిజిఎం ఐఎఫ్ఎ రాజశేఖర్, రీజినల్ టెలికాం ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ పివివి సత్యనారాయణ, యుఎలకెఎ (ఉల్కా) టీవీ ప్రతినిధి రవి కిరణ్, ఎజిఎంలు, ఎస్‌డిఇలు , భాగస్వాములైన టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

ఎఐసిసి సభ్యుడి గా సుధాకర్ బాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ఎన్నిక కావడం పట్ల ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎన్నికను అభినందిస్తూ డిసిసి ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ గుప్తా, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎన్. బజారన్న అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్‌పార్టీని నమ్ముకుని సుదీర్ఘకాలం నిలబడినందుకు సముచిత స్థానం దక్కిందన్నారు.

నేడు పిడిఎఫ్ అభ్యర్థుల నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కత్తినరసింహారెడ్డి

డాక్టర్ పోతుల నాగరాజు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గాలకు పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారు. ఉపాధ్యాయ కార్మిక విద్యార్థి యువజన ప్రజాసంఘాల మద్దతుతో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోతుల నాగరాజు కత్తి నర్సింహారెడ్డి అభ్యర్థులుగా తమ నామినేషన్ పత్రాలను అనంతపురంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి సమర్పించనున్నారు. అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి పిడిఎఫ్ ఎమ్మెల్సీఅభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ లతోపాటు యుటిఎఫ్, ఎస్‌టియు, సిఐటియు, ఎఐటియుసి, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్ లతోపాటు ఇతర ఉపాధ్యాయ బిసి సంఘాల నాయకులు హాజరుకానున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి కోరారు. కర్నూలు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఉద్యోగులు నిరుద్యోగులు తో పాటు కార్మిక వర్గాలకు చెందిన వారు పాల్గొనాలని వారు కోరారు.

పీడిత వర్గ ప్రతినిధి శ్రీశ్రీ

రెడ్ బుక్ డే సందర్భంగా 'మహా ప్రస్థానం' పుస్తక పఠనంలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పీడిత తాడిత వర్గ ప్రజల ప్రతినిధిగా శ్రీశ్రీ రచనల ద్వారా నిరూపించుకున్నారని పలువురు కవులు, రచయితలు అన్నారు. మంగళవారం కరూంరలె కార్మిక కర్షక భవన్లో రెడ్ బుక్ డే సందర్భంగా శ్రీ శ్రీ రచించిన మహాప్రస్థానం పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో కవి , రచయిత మహాప్రస్తానంలోని కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ ప్రారంభించారు. రెడ్‌బుక్‌డే ప్రాధాన్యతను వివరించారు. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడు మార్క్స్ రచించిన క్యాపిటల్ గ్రంధాన్ని ప్రపంచమంతా అధ్యయనం చేసిందన్నారు. మానవ చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్ర అని మార్క్స్ చెప్పారన్నారు. మార్క్సిజమే అజేయమని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. మార్క్సిజం, కమ్యూనిజం వెలుగులోనే శ్రీశ్రీ కవిత్వం వెలువడిందని అన్నారు. పుస్తకంలోని కవితలను పలువురు కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు చదివి వినిపించారు. కవితా పఠనం చేసిన వారిలో నామాట జంధ్యాల రఘుబాబు, చలం యోగ్యతాపత్రం కెంగార మోహన్, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ (అంకితం), జి వెంకటకృష్ణ (మహాప్రస్థానం), డి.పార్వతయ్య (జయభేరి), ఆవుల బసప్ప (ఒకరాత్రి), ఎస్ఎం జయరాజు(జేగంటలు), డాక్టర్ అరుణ (ఆకాశదీపం), డాక్టర్ మల్లిపోగు వెంకట లక్ష్మమ్మ (రుక్కులు), డి.అయ్యన్న(అవతారం), జి.హేమంత్ కుమార్ (బాటసారి), పులి చేరి మహేష్ (ఆశా దూతలు), టి.విజయులు (ఐ), ఆవుల చక్రపాణి యాదవ్ (శేషవగీతి), ఏవీ రెడ్డి (అవతలి గట్టు), ఇమ్మానియేల్ (సాహసి) కవిత వెంకటేశ్వర్లు (కళా రవి), యు.నరసింహ (బిక్షువర్సియసి), గుంపుల వెంకటేశ్వర్లు (ఒక్క క్షణంలో), టి. వెంకటేష్ (పరాజితులు), జి మధు (ఆః), సయ్యద్ జహీర్ అహ్మద్ (ఉన్మాది), పానుగంటి చంద్రయ్య (స్విన్ బర్న్ కవికి), జీవి సారథి (అద్వైతం), ప్రమోద్ చక్రవర్తి (వాడు), రమాదేవి (అభ్యుదయం), డాక్టర్ మధుసూదనాచార్యులు (వ్యత్యాసం), మహమ్మద్ రఫీ (మిత్యావాది), మహమ్మద్ మియా ప్రతిజ్ఞ మారుతీ పౌరోహితం (చేదు పాట), నాయకుల (కవితా కవితా), డాక్టర్ ఫమీద (నవ కవిత), డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి (దేశ చరిత్రలు), జె.రంగస్వామి (జ్వాలాతోరణం), పోస్టల్ ఈశ్వరయ్య (మానవుడా పులేటి నీలిమ సంధ్యా సమస్యలు), డాక్టర్ హెచ్ అక్తర్ భాను (దేనికొరకు), యెహెూషువ (కేక), యుఆర్ఎ రవికుమార్ (పేదలు), నాగేశ్వరా చారి (గర్జించు రష్యా), డాక్టర్ వీపురి వెంకటేశ్వర్లు (నిజంగానే), నాగాంజనేయులు (నీడలు) మునిస్వామి (జగన్నాథుని రథ చక్రాలు) కవితలను చదివారు.

శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని ఆవిష్కరిస్తున్న రఘుబాబు, కె.మోహన్, గౌస్ దేశాయి, సురేష్‌కుమార్, వెంకటకృష్ణ

భూసర్వే చేస్తున్న తహశీల్దార్ , ఇ తర రెవెన్యూ అధికారులు

భూ సర్వే తో భూములకు భద్రత : తహసీల్దార్

ప్రజాశక్తి- సి బెళగల్

భూ సర్వేతో భూములకు భద్రతఅని తహసీల్దార్ శివశంకర్ నాయక్ మండలంలోని రైతులకు సూచించారు. మండలంలో 12 రెవిన్యూ పంచాయతీలండగా అందులో 9 పంచాయతీలలో భూ సర్వే పూర్తయిందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో పక్కడ్బందీగా భూసర్వే ముమ్మరం చేయాలని పేర్కొన్నారు.

నెలలోపు పెళ్లి కావల్సింది...

ప్రజాశక్తి సి బెళగల్

నెలలోపు పెళ్లి తంతు పూర్తవ్వాల్సి ఉంది.. కానీ పాము కాటుకు బలయింది. సి బెళగల్ మండలం గుండ్రేవుల బోయ సరస్వతి (21) కాటికి వెళ్లాల్సి వచ్చింది. ఆ యువతికి చూపులు, తాంబూలాలు పెట్టుకొన్నారు. ఈ మంగళవారం పండితులను అడిగి మాహూర్తం చూసేందుకు తల్లిదండ్రులు సన్నాహాలు చేశారు. సోమవారం పొలంలో మొక్కజొన్న చొప్ప ఏరివేతకని వెళ్లారు. సరస్వతి కూడా పనిలోనే నిమగ్నం కాగా కాలికి విషపురుగు కాటువేసి వెళ్ళింది.ఇది చూసి తల్లిదండ్రులు వెంటనే నాటు వైద్యం చేయించి ఆ వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అదేరాత్రి కోలుకోలేక చనిపోయింది. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.



పోతులనాగరాజు ను గెలిపించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : వెనుకబడిన రాయ లసీమ జిల్లాలకు నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం పరిశ్రమలు నెలకొల్పి రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ సెంట్రల్ యూనివర్సిటీల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును పట్టభద్రులైన ఓటర్లు తమ మొదటి ప్రధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆటోలకు పోస్టర్లు వేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే రాయలసీమ పట్టభద్రులను నియోజకవర్గానికి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపంచాని కోరారు. సిఐటియు నాయకులు కె.రామకృష్ణ, సివిల్ సప్లయ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణ సిఐటియు నాయకులు జి. రమేష్ బాబు, మధు పాల్గొన్నారు.

అబ్దుల్ హఖ్‌కు ఘనంగా నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉస్మానియా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ ఎం. అబ్దుల్ హఖ్122 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.. ఉస్మానియా కళాశాల గ్రంథాలయంలో ఈ సందర్భంగా ఖురాన్ పఠనం పూర్తి చేసి దువా చేశారు. పర్షియన్ అధ్యాపకులు హెచ్ఎస్.అబ్దుల్ వహాబ్ నేతృత్వంలో విద్యార్థులకు ఖురాన్ పఠనం, నాత్ చదవటం లో పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథి ఉస్మానియా కళాశాల కార్యదర్శి , కరస్పాండెంట్ అజ్రా జావేద్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అందుకున్న బికాం విద్యార్థి ఎండి.ఖాషిఫ్ , ద్వితీయ బహుమతి ఇంటర్ బైపిసి విద్యార్థి ఎండి.ఉస్మాన్ ఖాద్రీ, తృతీయ బహుమతి ఇంటర్ బైపిసి విద్యార్థి ఎండి.యాకూబ్ లకు బహుమతితో పాటు ఖురాన్‌ను కూడా అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా అరబిక్ అధ్యాపకులు ఎండి.సుహైల్, ఉర్దూ అధ్యాపకులు ఎండి. అబ్దుల్ కరీం సాజిద్ విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మునాని మెడికల్ కళాశాలలో

కర్నూలు యునాని మెడికల్ కళాశాలలో అబ్దుల్ హక్ జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జైనుల్ అభిదిన్ మాట్లాడుతూ, హక్ ఉస్మానియా కళాశాల, యునాని కళాశాల, అరబిక్ కళాశాలలు, ఏర్పాటు చేశారన్నారు. ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హనీఫ్, డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, డాక్టర్ అబ్దుల్ రజాక్, డాక్టర్ నాసిర్, డాక్టర్ షర్ఫుద్దీన్, డాక్టర్ మహబూబ్ అలీ ఖాన్, డాక్టర్ సర్ఫరాజ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులుగా ఎంఎం నాయక్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులుగా సీనియర్ ఐఎఎస్ అధికారి ఎంఎం నాయక్ ను నియమిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల , టీచర్ శాసనమండలి స్థానాలకు ఎన్నికల పరిశీలకులుగా పోలా భాస్కర్ కాటమనేని భాస్కర్‌లను నియమించారు.

పేదలపై భారాలు మోపిన కేంద్రం : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉన్నత వర్గాలకు ఎర్ర తివాసిపరిచి పేదలపై భారాలు వేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణ అన్నారు. మంగళవారం కర్నూలు ఓల్డ్ సిటీలో రెడ్ బుక్ డే సందర్భంగా పార్టీ నగర కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశంలో కెవి.నారాయణ మాట్లాడారు. బడ్జెట్లో ఉన్నత వర్గాలకి ఎర్ర తివాచి పరిచి పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని విస్మరించి , వారిపై భారాలు వేయడం తప్ప ఎటువంటి ఉపశమనం కల్పించలేదని విమర్శించారు. పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెటును ప్రవేశం పెట్టిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వచ్చినప్పటికీ దేశ ప్రధాని ఈ బడ్జెట్ దేశాన్ని అభివృద్ధి పదం వైపు తీసుకొని వెళ్లడానికి ఉపయోగపడుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందన్నారు. అదేవిధంగా బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. విభజన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోగా ఉత్తరాంధ్ర, రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గ మాన్నరు. మన రాష్ట్రం నుండి వైసిపి ఎంపీలు ఉన్నప్పటికీ ఒక్కరు కూడా మాట్లాడిన పాపాన పోలేదన్నారు. నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. కర్నూలు కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చినట్లే ఇచ్చి దానికి నిధులు వెచ్చించకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు మేల్కొని కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయాలని, లేనిచో మన రాష్ట్ర పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు చైనత్యం కానంతవరకు ఇలాంటి మోసాలు జరుగుతూనే ఉంటాయన్నారు. పాత నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, నాయకులు అబ్దుల్ దేశాయి, నగర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెవి.నారాయణ

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

- జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్త-కర్నూల్ స్పోర్ట్స్

విద్యార్థులు చదువుతో సమానంగా రాణించాలని చక్కటి భవిష్యత్తు ఉంటుందని కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో శివాజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంతర్ పాఠశాలల ఫుట్ బాల్ పోటీలను ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు ముప్పారాజశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ముప్పా రాజశేఖర్ మాట్లాడుతూ క్రీడాకారులు తమలో దాగివున్న నైపుణ్యాలను ప్రదర్శించి పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. బాక్సింగ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ క్రీడల సాధన కోసం ప్రతి విద్యార్థి కొంత సమయాన్ని కేటాయిస్తే ఉత్తమ క్రీడాకారులుగా రాణించవచ్చన్నారు. నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రధాన శిక్షకులు ఎంఎన్వి.రాజు మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో సాధన చేస్తే మేటి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కార్యదర్శి పి. సునీల్ కుమార్, సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి, పోటీల నిర్వాహకులు వాసు, బ్రహ్మ కుమార్, జగదీష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ విజయ్ కుమార్, ప్రసాద్, సుబ్బయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసిన మాతృభాషా ప్రేమికులు

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బివి సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షతన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి ప్రిన్సిపాల్ , అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి అధ్యాపకులు డాక్టర్ విమల రోథ్, డాక్టర్ ఎం.ఫమిడా బేగం, వెంకట లక్ష్మమ్మ అనూష సుధారాణి పాల్గొన్నారు.

ఎఎన్‌ఎం ఆశా లతను సస్పెండ్ చేయాలి

- వైద్యాధికారికి సిఐటియు వినతి

ప్రజాశక్తి - కోసిగి రూరల్

వైద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఎన్‌ఎంగా పని చేస్తున్న ఆశాలతను సస్పెండ్ చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు వీరేష్, కార్యదర్శి రాముడు, ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం కోసిగి వైద్యాధికారి నజీర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎఎన్‌ఎం ఆశాలత ఆశావర్కర్ల పట్ల వివక్ష చూపుతూ చదువు లేకపోవడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని 'నేను చెప్పింది చేయాల'ని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. లేకపోతే ఉన్నతాధికారులకు చెప్పి ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరిస్తూ, ఆమె విధులను కూడా ఆశావర్కర్లతో చేయిస్తున్నారని చెప్పారు. ప్రతినెలా మామూలు ఇవ్వాలని, గర్భిణుల నుంచి కూడా ప్రతి నెలా రూ.500 వసూలు చేసి ఇవ్వాలని ఆశాలత చెప్పారని అన్నారు. చిర్తనకల్ ఆశావర్కర్ మహాదేవి, ముగలదొడ్డి ఆశావర్కర్ విజయలక్ష్మిలు 'డబ్బులు ఎందుకు ఇవ్వాల'ని ప్రశ్నించారని తెలిపారు. ఎఎన్‌ఎం ఆశాలత ఆశావర్కర్లను దూషిస్తూ చిర్తనకల్ ఆశావర్కర్ మహాదేవి కుమారునిపై దాడి చేశారని చెప్పారు. కేసులు పెడతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఎఎన్‌ఎం ఆశాలతపై సమగ్ర విచారణ చేపట్టి విధుల నుంచి బహిష్కరించి, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలతపై త్వరలో కలెక్టర్‌కు, డిఎంహెచ్‌ఒకు ఫిర్యాదు చేస్తామన్నారు.

'పది' ఉత్తీర్ణత పెంపునకు కృషి చేయాలి

- ఉపాధ్యాయులకు అధికారుల సూచన

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న అధికారులు

పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పెంపునకు అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎంఇఒ వినోద్ కుమార్, ఇఒఆర్‌డి నగేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని హెచ్.కైరవాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో వివిధ సబ్జెక్టులు బోధిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ... పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ టెస్టులు, డైలీ టెస్టులు నిర్వహించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పండగలను ఆనందంగా జరుపుకోవాలి

- చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి - బినిగేరిలో బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-ఆలూరు

పోటీలను ప్రారంభిస్తున్న విరుపాక్షి

ప్రజలు పండగలను ఆనందంగా జరుపుకోవాలని చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి ఆకాంక్షించారు. మంగళవారం ఆస్పరి మండలం బినిగేరి గ్రామంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలను చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడారు. బినిగేరి గ్రామంలో ప్రజలు, భక్తులు ప్రతేడాది శివరాత్రి మహోత్సవాన్ని కలిసికట్టుగా వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి బండలాగుడు, భజన పోటీలు నిర్వహించడం బినిగేరి ప్రజల ప్రత్యేకత అన్నారు. ఈ భజన పోటీలకు తనవంతుగా రూ.70 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. సర్పంచి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాగునీరందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఆలూరు : ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు సచివాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బి.బాలకృష్ణ, జి.రంగస్వామి మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు, పాలకులు ముందస్తుగా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. గ్రామంలో వారం రోజుల నుంచి తాగడానికి నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా తాగడానికి నీరివ్వాలని, లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న బాలకృష్ణ

నాగరాజును ఎమ్మెల్సీగా గెలిపించాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు - గోనెగండ్లలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - గోనెగండ్ల

నిజాయితీ పరుడు, సామాజిక బాధ్యత కలిగి, నిరంతరం ప్రజలు, ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై గళమెత్తే ప్రజల గొంతుక పోతుల నాగరాజును పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గోనెగండ్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గోనెగండ్లలోని తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఆవరణలో, సచివాలయాలు, పోస్ట్ ఆఫీస్ వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై మాట్లాడుతూ... ఉద్యోగుల హక్కుల భద్రత కోసం పని చేస్తూ, వెనుకబడిన రాయలసీమకు నిధులు, నీళ్లు ఇవ్వాలని, నిరుద్యోగాన్ని పారదోలాలని రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్న పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు, ఎపిడబ్ల్యుజెఎఫ్ డివిజన్ ఉపాధ్యక్షులు దండు ఖాజా, నాయకులు రంగ, మారేష్, బాబు, ఉరుకుందు, రామన్న, వెంకటేష్, శ్రీరాములు పాల్గొన్నారు. **హోళగుంద** ఎంపిడిఒ, తహశీల్దార్, సచివాలయాల దగ్గర సిఐటియు నాయకులు ప్రచారం నిర్వహించారు. సిఐటియు నాయకులు వెంకటేష్, నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించుకుందామని కోరారు. **నందవరం** పాత తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో నందవరం మండల బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం గోడపత్రికను విడుదల చేశారు. ప్రధాన వీధుల్లో అతికించారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.గురు శేఖర్, రైతు సంఘం జిల్లా నాయకులు పంపన్న గౌడ్ మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువత, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తులకు ఓటు వేసి గెలిపిస్తే, ఉపాధ్యాయ, నిరుద్యోగులకు అండగా ఉంటారని తెలిపారు. సిఐటియు తాలూకా కార్యదర్శి రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజు, జిల్లా కమిటీ సభ్యులు నాగప్ప, వ్యకాస మండల నాయకులు తిమ్మప్ప, బొజ్జన్న, సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, స్వచ్ఛభారత్ నాయకులు శాంతప్ప, చేతి వృత్తిదారుల సంఘం మండల నాయకులు విజయకుమార్, సిఐటియు నాయకులు రవిరాజు పాల్గొన్నారు.

గోనెగండ్లలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నందవరంలో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

హోళగుందలో నాయకుల ప్రచారం

మాతృభాష ఏదైనా తల్లితో సమానం

- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్

ప్రజాశక్తి - ఆదోని

'మనం తల్లిని ఎంత గౌరవిస్తామో మాతృభాషను కూడా అంతే గౌరవించాల'ని ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు. మంగళవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భాష తెలుగు కావచ్చు, ఆంగ్లం కావచ్చు, హిందీ కావచ్చు ఎవరి భాష వారికి అది గొప్పదన్నారు. మాతృభాష పట్ల మమకారం, అభిమానం సహజంగా ఉన్నా అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించడానికి హిందీ, ఆంగ్ల భాషల్లో నేర్పరితనం ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. గ్లోబలైజేషన్‌లో భాగంగా ప్రపంచం ఒక కుగ్రామం అవుతున్నందున విద్యార్థులు విధిగా భాషలపై పట్టు సాధించాలని సూచించారు. ఆంగ్ల భాషపై మోజు ఉన్నప్పటికీ మాతృభాషను చులకన చేయరాదన్నారు. అధ్యాపకులు రాంకిషన్, మధు, వెంకటేశులు, ప్రకాష్‌రావు, ఎర్రిస్వామి, బాలస్వామి, నరసింహులు, ఉమాదేవి, సంతోషి పాల్గొన్నారు.

కార్మికులపై దురుసుగా మాట్లాడిన వారిని శిక్షించాలి

- సబ్ కలెక్టర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని మండగిరి పంచాయతీ కార్మికులపై దురుసుగా మాట్లాడి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, మండల ఉపాధ్యక్షులు తిక్కప్ప డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్‌కు, ఎంపిడిఒకు, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండగిరి పంచాయతీ కార్మికులు తిరుమల్ నగర్‌లో పని చేస్తుండగా సనా ఫంక్షన్ హాలు వెనుక ఉన్న ఏరియాలో రిటైర్డ్ ఎఎస్ఐ నాగరాజ్ వచ్చి కార్మికులపై దురుసుగా మాట్లాడారని తెలిపారు. ఇంతకుముందు మహిళా స్వీపర్లను కూడా భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. నాగరాజు నుంచి కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు గోపాల్, వెంకటేష్, వాసు, రామకృష్ణ, ఉల్లిగమ్మ, అంజనమ్మ, నాగలక్ష్మి, సరోజమ్మ, సుగుణమ్మ, ఈరమ్మ, ఇందిరమ్మ, రాజు, అంజనమ్మ పాల్గొన్నారు.

ఎప్పుడూ అధ్యయనం చేయాలి

- గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఆలూరు

విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఎల్లప్పుడూ అధ్యయనం చేస్తుండాలని ఆలూరు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో సైన్స్ డే సందర్భంగా 9వ తరగతి బాలికలకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్లమ్మ మాట్లాడారు. భౌతిక శాస్త్రాన్ని కనుగొన్న సివి.రామన్ గుర్తుగా ఫిబ్రవరి 28న సైన్స్ డే నిర్వహిస్తారని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు సైన్స్‌పై మక్కువ పెంచేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు హకీమ్, శైలజ, ముంతాజ్ బేగం, శశికళ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో 'వందగల్లు' ప్రతిభ

ప్రజాశక్తి - కోసిగి రూరల్

కోసిగి మండలం వందగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మౌనేష్, దేవి రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ చాటారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగా లింగమూర్తి మాట్లాడారు. ఈనెల 17, 18, 19న విశాఖపట్నంలో జరిగిన అండర్-14 బాలుర రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో కర్నూలు జట్టు 3వ స్థానంలో నిలిచిందని తెలిపారు. అలాగే 18, 19, 20న అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల సెపక్ తక్రా పోటీల్లో కర్నూలు జట్టు మూడో స్థానంలో నిలిచిందని చెప్పారు. జిల్లా జట్టు తరఫున వందగల్లు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయానికి కృషి చేశారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

24న భద్రకాళి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

చిప్పగిరి : మండలంలోని రామదుర్గం గ్రామంలో ఈనెల 24న నూతన భద్రకాళి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నారు. అలాగే ఇతర విగ్రహాల ప్రతిష్ఠాపన, అజాత శంభు లింగ శివాచార్య మహా స్వామి ఆశీస్సులతో వేదశ్రీ డాక్టర్ జెఎం.పంపాపతి శాస్త్రి, శిష్యులైన వేదశ్రీ జెఎం.మర్రి స్వామి శాస్త్రి బృందం ఆధ్వర్యంలో నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగే 24 వరకు పూజలు నిర్వహించనున్నారు. మంగళవారం గ్రామ వీర శైవులు, ప్రజలు, భక్తాదులు మాట్లాడారు. 24న జరిగే భద్రకాళి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు తరలిరావాలని కోరారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

'ఏజెంట్లపై నిబంధనలు ఎత్తేయాలి'

ఆదోనిరూరల్ : మార్కెట్ కమిటీల్లో కమీషన్ ఏజెంట్లపై విధించిన 194 క్యూ నిబంధనను ఎత్తివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 23న రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్కెట్ కమిటీలకు బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాష్ట్ర మార్కెట్ కమిటీ కమీషన్ ఏజెంట్ అసోసియేషన్ కోశాధికారి వీరభద్ర గౌడ్ తెలిపారు. మంగళవారం ఆదోని మార్కెట్ యార్డు కార్యదర్శికి బంద్ వినతిపత్రం అందించారు. ఆదోని కమీషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, కోశాధికారి పద్మనాభయ్య, రాజా గౌడ్, కొల్లి రమేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI.
E.P. 73/2022
IN
O.S. 316/2018

Between: -
Golla Ranganna. ...Decree Holder
Vs
B.Suryanarayana Reddy. ...Judgment Debtor

Notice to Judgment Debtor-
B.Suryanarayana Reddy S/o B.Hanumantha Reddy aged about 45 years, Lecturer, resident of H.No.2/268/A, Thirumala Nagar, Adoni.

Whereas the above named Decree Holder filed an E.P. for recovery of E.P. amount of Rs. 2, 97, 909/- and the same is posted for your appearance if any on 03-04-2023.

You are hereby directed to appear in person or through your Advocate on 03-04-2023 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence and made set ex parte.

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Decree Holder.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI.
IA. 109/2022
IN
O.S. 234/2018

Between: -
P.Ramesh. ...Petitioner
Vs
1). M.V.Eranna died by L.R's
2). M.V.Parvathi
3). M.V.Harsha Kumar
4). M.V.Pavithra. ...Respondants

Notice to Respondants 2 to 4-

Respondant No. 2- M.V.Parvathi w/o M.V.Eranna, Hindu, aged about 40 years, Housewife, resident of H.No.9/236, Kosigi village and Mandal

Respondant No. 3-M.V.Harsha Kumar S/o M.V.Eranna, Hindu, aged about 17 years, Minor,

Respondant No. 4- M.V.Pavithra

D/o M.V.Eranna, Hindu, aged about 16 years, Minor, R3 and R4 are Minors by Mother Guardian M.V.Parvathi w/o M.V.Eranna, Hindu, aged about 40 years, Housewife, resident of H.No.9/236, Kosigi village and Mandal

Whereas the above named Petitioner filed the petition for adding the Legal Representatives of the 1st Respondant and the same is posted for your appearance on 02-03-2023.

You are hereby directed to appear in person or through your Advocate on 02-03-2023 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence.

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Petitioner.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
A.S. 9/2022

BETWEEN:-
K.Khasim Vali. ...Appellant
Vs
Banu Bee and others. ...Respondants

Notice to Respondants 1, 5 to 11-
Respondant No. 1-Banu Bee D/o Late A.Ibrahim Sab, Muslim, aged about 43 years, resident of Pedda Harivanam Village, Adoni Mandal

Respondant No. 5- Shareefa Bee w/o J.M.Basha D/o K.Munna Sab, Muslim, aged about 37 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni
Respondant No. 6-Mohammed Nabi S/o Munna Sab, Muslim, aged about 51 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni
Respondant No. 7-Chand S/o K.Munna Sab, Muslim, aged about 29 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni
Respondant No. 8- Mukthyar Ahmed S/o K.Munna Sab, Muslim, aged about 29 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni Respondant No. 9-Fathima Bee w/o Mahaboob Basha D/o K.Munna Sab, Muslim, aged about 27 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni
Respondant No. 10-Noorjaha D/o K.Munna Sab, Muslim, aged about 31 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni Respondant No. 11-Munawar Asia D/o K.Munna Sab, Muslim, aged about 28 years, resident of H.No. 18/494, Matkarwadi Street, Adoni

Whereas the above named Appellant filed an appeal and the same is posted for your appearance on 20-03-2023.

You are hereby directed to appear in person or through your Advocate on 20-03-2023 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence.

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Appellant.

నైతికత పెంపునకు జన జాగరణ

- జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మానవత - నైతికత నినాదంతో జాగృతి ఉద్యమం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మానవుల్లో నశించిపోతున్న మానవతను, నైతికతను మేల్కొల్పడానికి జమాతే ఇస్లామి హింద్ చేపట్టిన ఈ జన జాగరణ కార్యక్రమం చాలా మంచిదని వక్తలు తెలిపారు. జమాతే ఇస్లామి హింద్ మార్చి 11 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'మానవత, నైతికత' అనే నినాదంతో జాగృతి ఉద్యమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం పట్టణంలోని పుర ప్రముఖులతో ఆటో స్టిక్కర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఆల్ఫ్రెడ్ రాజు, మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర బాబు, ప్రముఖ న్యాయవాది లక్ష్మీనారాయణ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, సిపిఐ కార్యాలయంలో నాయకులు రంగన్న, ప్రముఖ కవి కదిరికోట ఆదెన్న, కౌన్సిలర్ దయాసాగర్ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇక ముందు కూడా ఇలాగే ప్రజలందరిలో ఐకమత్యం సోదర భావం పెంపొందించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉద్యమంలో భాగంగా సామాజిక, రాజకీయ, వివిధ ప్రత్యేక రంగాలకు సంబంధించిన ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశాలు, వివిధ మతాల ఆధ్యాత్మిక గురువులతో చర్చాగోష్ఠిలు, వ్యక్తిగత పరిచయాలు, కరపత్రాలు, పోస్టర్ల పంపిణీ, సోషల్ మీడియా ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఐవైఎం బాధ్యులు ఇస్మాయిల్ తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వాములై దీనిని విజయవంతం చేయాలని ఎంపిజె రాష్ట్ర కార్యదర్శి ఎల్ఎమ్‌డి.ఖదీరన్న కోరారు. మూసా, లాల్ సాబ్, మహేష్, ప్రవీణ్, రహమాన్ పాల్గొన్నారు.

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైసిపితోనే బీసీలకు రాజ్యాధికారం

- వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి మధుసూదన్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో బీసీల అభివృద్ధి వైసిపితోనే సాధ్యమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ కార్పొరేషన్లు తీసుకొచ్చి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా చేయూత అందిస్తున్నారని వివరించారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటానని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, వక్ఫ్ బోర్డ్ జిల్లా అధ్యక్షులు నియాజ్ అహ్మద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు రాజకీయ భరోసా

- విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున

ప్రజాశక్తి - దేవనకొండ

బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ భరోసా ఇచ్చిన జననేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఎన్నడూ లేని విధంగా బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. సామాజిక న్యాయం కల్పించడమే ధ్యేయంగా చట్టసభలో బలహీన వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం మనోధైర్యం కల్పిస్తోందని చెప్పారు. వాల్మీకుల చిరకాల కోరిక అయిన ఎస్టీ రిజర్వేషన్‌ను కల్పించి ముఖ్యమంత్రి న్యాయం చేయాలని కోరారు.

ఆదోనిలో పత్తి ధర

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం గరిష్ట పత్తి ధర క్వింటా రూ.8,045 పలికింది. గత శుక్రవారం కంటే పత్తి ధర రూ.62 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా పత్తి కనిష్ట ధర రూ.5,369, మధ్య ధర రూ.7,779 పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. మంగళవారం మార్కెట్‌కు 391 (1382 క్వింటాళ్లు) లాట్స్ పత్తి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

టిడిపి కార్యకర్తలపై దాడి దారుణం

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మిగనూరులో

ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు

ఆలూరులో మాట్లాడుతున్న మండల కన్వీనర్ అశోక్

గన్నవరంలో టిడిపి కార్యాలయంపై వైసిపి నాయకులు దాడి చేయడం దారుణమని టిడిపి నాయకులు మండిపడ్డారు. మంగళవారం వారి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మాదిరె భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఎల్ఎల్‌సి మాజీ ఛైర్మన్ రామస్వామి, పట్టణ మైనార్టీ నాయకులు సాంబగల్ ఫకృద్దీన్, రాష్ట్ర నాయకులు వడ్డెమాన్ గోపాల్ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలపై వైసిపి దాడులు, బెదిరింపులు, విధ్వంసాలకు తెగబడుతోందని మండిపడ్డారు. గన్నవరంలో విధ్వంసానికి పాల్పడిన వైసిపి శ్రేణులను వదిలేసి, టిడిపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పోలీసులు స్వతంత్ర ప్రతిపత్తిని వదిలి, అధికార వైసిపికి అనుకూలంగా వ్యవహరించడం తగదన్నారు. రాజకీయాల్లో భౌతిక దాడులను ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని కోరారు. అలాగే పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రతిపక్ష పార్టీలపై దాడులు, బెదిరింపులు, విధ్వంసాలకు తెగబడుతోందని విమర్శించారు. నాయకులు జయరామ్, శేషిరెడ్డి, అల్తాఫ్, సజ్జాత్ హుస్సేన్, గణేకల్లు బి.విరుపాక్షి, నాగేంద్ర రెడ్డి, పి.ఎల్లప్ప, విజయ్ కుమార్, హుస్సేన్, సైదులు, మాబాష, రామాంజి, ఈరన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచకత్వం, రాక్షసత్వంతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తున్న విషయం ఘటనతో మరోసారి బట్టబయలైందని విమర్శించారు. **ఆలూరు** టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ అశోక్ మాట్లాడారు. వైసిపి అరాచకాలు రోజురోజుకూ హద్దుమీరుతున్నాయని మండిపడ్డారు. టిడిపి కార్యాలయంపై దాడులు చేసిన వారిని వదిలేసి టిడిపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాయకులు నారాయణ, భాస్కర్, చంద్రశేఖర్, నాగరాజు, మహేష్, రామాంజిని, రాము, అంజినయ్య, వన్నూరు పాల్గొన్నారు. **హోళగుందలో** టిడిపి నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా చేశారని తెలిపారు. మండల మాజీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పంపాపతి, పులి మల్లి, తిప్పన్న, కోటి ముదియ, దిద్ది వెంకటేష్, పీరన్న, టిడిపి యూత్ నాయకులు మంజునాథ్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రజల ప్రయోజనాల కోసమే పాదయాత్ర

- వెంటిలేటర్‌పై ఉన్న సీమ ప్రజలు
- రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసమే పాదయాత్ర చేపడుతున్నామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు జరుగుతున్న అన్యాయంపై ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు నోరు విప్పకపోతే రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని, ఇప్పటికే రాయలసీమ వాసుల పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్న రోగిలా ఉందని చెప్పారు. ఇప్పటికైనా కళ్ళు తెరవాలని స్పష్టం చేశారు. మంగళవారం ఆదోనిలోని ఆర్‌సిసి కార్యాలయంలో ఆర్గనైజింగ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాయలసీమ ప్రాంతం ఒక పెద్ద సుడిగుండంలో ఉందని, రాయలసీమకు అందరూ కలిసి మరణ శాసనం రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకేసుల వద్ద నిర్మిస్తున్న తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మించాలని కోరామని తెలిపారు. అనేక ఆందోళనలు చేపట్టి చివరకు సీమలోని 52 మంది ఎమ్మెల్యేలకు, 8 మంది ఎంపీలకు విన్నవించినా ఎవరూ నోరు విప్పలేదన్నారు. సీమ ప్రజలపై మరో విపత్తు వచ్చి పడిందని, 'అప్పర్ భద్ర'ను కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి మొదటి విడతగా రూ.5,300 కోట్లు కేటాయించిందని తెలిపారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మిస్తే తుంగభద్ర డ్యామ్ కింద ఆధారపడి ఉన్న ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి, కెసి కెనాల్ రైతులకు, ప్రజలకు తాగు, సాగునీరు అందవని చెప్పారు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రం నోరు విప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరిగే అన్యాయం గురించి ప్రజలకు వివరించేందుకు ఈనెల 25న ఆర్‌డిఎస్ నుంచి మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర 25, 26, 27న కొనసాగి 28న ఆదోని పట్టణానికి చేరుకొని భారీ ప్రజా ప్రదర్శన రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాయకులు లక్ష్మిరెడ్డి, అజయ్ బాబు, ప్రముఖ వ్యాపారవేత్త ఉమ్మి సలీం, ప్రజా సంఘాల నాయకులు షేక్షావలీ, సుజ్ఞానమ్మ, గంగన్న, గోపాల్, కల్లుబావి రాజు, ఆర్‌సిసి రాజు, బద్రి స్వామి, మంజునాథ్, మోహన్ బాబు, ఆదినారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

ఉర్దూలోకి భగవద్గీత శ్లోకాలు

- చెబుతూ అనువదించిన ముస్లిం యువతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి భగవద్గీత శ్లోకాలను అవపోషణ చేసుకుంది. గీతలోని ప్రతి శ్లోకాన్ని ఉర్దూలోకి అనువదిస్తూ అన్ని మతాల సారాంశం అంతిమంగా ఒకటేనని చెబుతోంది. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో శ్రీరామదేవర, శ్రీకాశీ విశ్వనాథ స్వామి, శ్రీఆంజనేయ స్వామి 16వ రథోత్సవం సందర్భంగా ఈనెల 21 నుంచి 25 వరకు ఆమె ప్రవచనాలు చెప్పించేందుకు పిలిపించారు. మంగళవారం ఆలయ ధర్మకర్త ఆదినారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాలులో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పరమతం గురించి తెలుసుకోవాలనే ఆలోచన వచ్చిందని, హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీతపై అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. భగవద్గీతను ఉర్దూలోకి అనువాదం చేశానని, హిందువుల పవిత్ర గ్రంథం గీత గురించి తెలుసుకోవడానికి ఎవరిని అగిడినా ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెప్పడంతో భగవద్గీతను పూర్తిగా చదివి ఉర్దూలోకి మార్చాలనుకున్నానని చెప్పారు. మూడు భాషల్లో భగవద్గీతను పూర్తిగా చదివి తన వయస్సు వారికి అర్థమయ్యేలా ఉర్దూలోకి అనువాదం చేశానని తెలిపారు. మూడు నెలల్లో భగవద్గీతలోని మొత్తం 700 శ్లోకాలు, 18 అధ్యయనాలను ఉర్దూలోకి అనువదించినట్లు చెప్పారు. శ్లోకాలను ఉర్దూలో రాసే సమయంలో ఎన్నో సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. భగవద్గీత - ఖురాన్ రెండు గ్రంథాల్లో ఒకే అర్థం వచ్చిన శ్లోకాలను 500 వరకు గుర్తించానని చెప్పారు. మనిషి ఎలా జీవించాలో అందరికీ అర్థమయ్యేలా సులభంగా అనువదించానని తెలిపారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శివన్న, రాము, బోధన్ పట్టణానికి చెందిన సాయినాథ్, హిబా ఫాతిమా తండ్రి ఆమేద్ ఖాన్, రంజాన్, మర్రిస్వామి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హిబా ఫాతిమా

రైల్వే గేటు పడిందంటే.. ట్రాఫిక్ ఇబ్బందులే..

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె వైపు ప్రతిరోజు వందలాది వాహనాలు ద్విచక్ర వాహనదారులు రైల్వే గేట్ మీదుగా వెళ్లడం జరుగుతుంది. బేతంచర్ల మీదుగా డోన్ వైపు, నంద్యాల వైపు గూడ్స్ రైలు వెళ్లేటప్పుడు గేటు పడిందంటే పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని ప్రయాణికులు ప్రజలు వాపోతున్నారు. బనగానపల్లె, కోవెలకుంట్ల పోవుటకూ ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే వాహనదారులు వెళ్ళాల్సి వస్తుంది. రైలు వచ్చేటప్పుడు గేటు పడిందంటే పరిస్థితి దారుణంగా ఉంటుంది. వాహనదారులు ప్రయాణికులు గాబాల్సిందే. రైలుబండ్లు వెళ్లిన తర్వాత ఒకేసారి వాహనదారులు ఇరువైపుల రావడంతో ట్రాఫిక్ అంతరాయం పూర్తిగా ఏర్పడుతుంది. ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ప్రయాణికులు ప్రజలు ఎన్నోసార్లు విన్నవించారు. మరి ఎందుకు ఈ సమస్యకు పరిష్కారం అవడం లేదు సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చేయాలని వాహనదారులు, ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్సీకి అర్హులు కారా..!

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్సీ పదవులకు అర్హులు కారా, వైసిపి ప్రభుత్వం విస్మరించడం తగదని అని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రామాచారి ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని విశ్వరూప నగర్లో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్సీలను ప్రకటించిన జాబితాలో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించకపోవడం, జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రేమ ఎలాంటిదో విశ్వబ్రాహ్మణులు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతిపక్ష నేతగా విశ్వబ్రాహ్మణులకు జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చి తప్పారన్నారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నా గుర్తించకపోవడం బాధాకరమన్నారు. వైసిపికి రానున్న రోజుల్లో విశ్వబ్రాహ్మణులు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

పోస్టర్ ఫ్రీ పట్టణంగా ప్రకటిద్దాం : కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ, ప్రవేట్ గోడలపై, ప్రముఖ నాయకుల విగ్రహాలపై ఎటువంటి పోస్టర్లు, కరపత్రాలు అతికించకుండా పట్టణాన్ని పోస్టర్ ఫ్రీ పట్టణంగా ప్రకటిద్దామని మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి పట్టణ ప్రజలకు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రస్తుతమున్న నిబంధనల మేరకు పట్టణాన్ని పోస్టర్ ఫ్రీ పట్టణంగా ప్రకటించడానికి నిశ్చయించినట్లు తెలిపారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు 10 వేల రూపాయల చొప్పున జరిమానా విధించనున్నట్లు పేర్కొన్నారు.

తెలుగు గంగ ఉపకాల్వలో మృతదేహం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని పెద్ద కంబలూరు గ్రామ పొలిమేరలో తెలుగు గంగ 19a ఉప కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ తెలుగు గంగ ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహానికి మృతదేహం కొట్టుకొచ్చిందన్నారు. ఎవరైనా తప్పిపోయిన వ్యక్తి ఉంటే రుద్రవరం ఎస్ఐ 9121101171, సిరివెళ్ల సిఐ 9121101169కి తెలియజేయాలన్నారు.

ఇఒ లవన్నపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం

ప్రజాశక్తి - శ్రీశైలం

దేవస్థానం ఇఒ లవన్నపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కొమరం భీమ్ ఆదివాసి, చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం అన్నారు. మంగళవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టు స్థానిక భగత్ సింగ్ గ్రంథాలయంలో వై ఆశీర్వాదం మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఈవో లవన్నపై కొంతమంది దుష్ప్రచారం చేయడం బాధాకరం అన్నారు. నిరంతరం స్వామివారి సేవలో ప్రజల సేవలో నిమగ్నమై పనిచేస్తున్న లవన్న దళితుడైనందునే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయనకున్న గురుభక్తితో శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని ఆయనకు నమ్మకంతో ఈవోగా నియమించారన్నారు. తప్పుగా భావించి దళితులు కాళ్లు పట్టుకోవడం ఏంటి అని అవమానం చేస్తున్నారు. దళిత, గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే దళిత, ఆదివాసి గిరిజన సంఘాలుగా వ్యతిరేకిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బెనర్జీ, వై శ్రీను, ఎస్కే వలీ, సమదు బాబు, అప్పలకొండ నాగూర్ వలి, తోటమాలి వర్కర్స్ యూనియన్ గోపాల్ నాయక్, రాజు నాయక్, శీను, వెంకటేశ్వర్లు, అల్లూరి సీతారామరాజు చెంచు గిరిజనసంక్షేమ సంఘం సంఘం అధ్యక్షులు దండసాని వెంకటేశం, కొమరం భీం చెంచు గిరిజన సంక్షేమ సంఘం కుడుముల వెంకటేశ్వర్లు, గంగమ్మ, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ' గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని నారాయణ స్కూలు గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఎంఈఓ ఫైజునిసా బేగంకు వినతిపత్రం అందజేశారు. తదనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు టీ. మధు కుమార్ మాట్లాడుతూ నారాయణ స్కూల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకుండా నిర్వహిస్తూ.. వాహనాలు ఫిట్నెస్ లేకుండా నడుపుతున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం వారు నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులకు పర్మిషన్ లేకుండా అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున్నారన్నారు. అడ్మిషన్స్ పేరుతో వేలకు వేల రూపాయలు విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని అన్నారు. యాజమాన్యంపై వెంటనే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల పెద్దయెత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రవికిరణ్ పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - చాగలమర్రి

గ్రామాల్లో రైతులు సస్యరక్షణా చర్యలు చేపట్టడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలియజేశారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పొలం బడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో రైతుల పొలాల్లో పొలంబడి నిర్వహించి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పలు సలహాలూ, సూచనలిచ్చారు. తెగుళ్ల పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే తీసుకోవాల్సిన చర్యలను తెలియజే శారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతిలో వ్యసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన

రుద్రవరం : రుద్రవరం గ్రామానికి చెందిన మామిడి రైతు మల్లేష్ తోటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి జ్యోతి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడిలో పండు ఈగ నివారణకు పీరమొన్ ట్రాప్‌లు అమర్చాలని చెప్పారు. దీని ద్వారా మామిడి తోటలో వచ్చే పండు ఈగను నివారించవచ్చని, నాణ్యత పరంగా అధిక దిగుబడులను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు మరియు హార్టికల్చర్ అసిస్టెంట్ ఫణింద్ర పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయాలపై దాడి సిగ్గుచేటు

ప్రజాశక్తి - కొత్తపల్లి

టిడిపి ఆఫీసులపై నాయకులపై వైసిపి నాయకులు దాడులు చేయడం సిగ్గుచేటని టిడిపి మండల నాయకులు కె.వి శివారెడ్డి, నాగ శేషన్న, మాజీ కొలను భారతి చైర్మన్ లింగస్వామి గౌడు అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించమంటే దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేఖర్ శంకర్ పలువురు ఉన్నారు. **నందికొట్కూరు :** గన్నవరంలో టిడిపి కార్యాలయంపై దాడిని దారుణం అని టిడిపి నాయకులు దేవల్ల మురళి అన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాతా రమేష్ రెడ్డి, హరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ నంది ఆలయాన్ని దర్శించుకున్న ఎపి ప్రెస్ అకాడమీ సెక్రటరీ

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని ప్రథమ నంది, నాగనంది సూర్య నంది, శ్రీ కృష్ణ తదితర ఆలయాలను ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సెక్రెటరీ యం. బాలగంగాధర తిలక్ మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దమ్మ అన్నదాన సత్రానికి విరాళం

బనగానపల్లె : మండలంలోని టంగుటూరు పెద్దమ్మ అన్నదాన సత్రానికి భక్తులు రూ.15,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన బిజ్జల కృష్ణా రెడ్డి, కోడలు సుజల దంపతులు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

చాగలమర్రి : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో మహిళా ఆర్థిక అక్షరాస్యతపై పొదుపు లక్ష్మి మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మేనేజర్ సురేష్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ ఈశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

- హత్య అంటున్న బంధువులు

వెలుగోడు : వెలుగోడు పట్టణానికి చెందిన అస్మాబి (27) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జగన్మోహన్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ కాల్వబుగ్గ గ్రామానికి చెందిన అస్మాబీకి వెలుగోడుకి చెందిన మహబూబ్ బాషతో 10 సంవత్సరాల క్రితం వివాహం అయిందన్నారు. కుటుంబ కలహాలతో అస్మాబి ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఇది ఇలా ఉండగా అస్మాబి తల్లిదండ్రులు అస్మాబీని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపిస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం వెలుగోడుకు తీసుకొచ్చిన మృత దేహం వాహనాన్ని స్మశాన వాటికకు తరలించకుండా అడ్డుపడ్డారు. పోలీసులు జోక్యం చేసుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో అంత్యక్రియలు జరిగాయి. అస్మాబి తండ్రి ముర్తుజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పాలకులకు మంచిబుద్ధిని ప్రసాదించాలి

- లక్ష్మీనరసింహస్వామి వార్లకు వినతి

- 28న చలో ఆదోనిని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - రుద్రవరం

రాయలసీమ సమస్యలు పరిష్కరించేలా పాలకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లకు కరపత్రం రూపంలో రాయలసీమ కళావేదిక నంద్యాల జిల్లా నాయకులు ఇల్లూరి చిన్న నారాయణగౌడ్, రాయలసీమ స్టీరింగ్ కమిటీ జిల్లా నాయకులు యంవి.రమణారెడ్డిలు వినతి పత్రం అందజేశారు. మంగళవారం రుద్రవరం బలిజపేటలో కొలువు దీరిన అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శించుకొని పూజలు చేసి అనంతరం గ్రామంలో ప్రచారం చేశారు. కర్నాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టును నిలిపివేయాలని, సంగమేశ్వరం వద్ద ఊయల బ్రిడ్జి బదులు బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మించాలని కోరుతూ రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వాన ఈ నెల 25న ఆర్డీఎస్ నుండి ఆదోని వరకు జరిగే రాయలసీమ రైతు ప్రజాపాద యాత్ర, 28న ఆదోనిలో జరిగే రాయలసీమ ప్రజా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ప్రచారంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

మండలంలో పుచ్చకాయలపల్లి గ్రామంలోని కస్తూరిబా బాలిక పాఠశాల విద్యార్థినిలకు మంగళవారం ఏఎన్ఎం లక్ష్మీదేవి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఒ అంజనమ్మ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటి సరఫరాకు కృషి

- సర్పంచి డి హుసేన్ బి గుర్రప్ప

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండలంలోని కోటపాడు గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని సర్పంచి డి హుస్సేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. మంగళవారం కోటపాడు గ్రామంలోని గ్రామీణ నీటి సరఫరా ఓవర్ హెడ్ ట్యాంక్ శుభ్రతను సర్పంచి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా క్లోరినేషన్ ద్వారా నీటి శుద్ధి చేస్తున్నామన్నారు.

క్లోరినేషన్ చేస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌కుమార్

వైసిపిది రాక్షస పాలన : టిడిపి

ప్రజాశక్తి- పత్తికొండ

వైసిపి ప్రభుత్వంలో రాక్షస పాలన కొనసాగుతుందని , టిడిపి నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అశోక్ కుమార్, సాంబశివారెడ్డి, రామా నాయుడు మాట్లాడుతూ గన్నవరంలో ఎమ్మెల్యే వంశీ వర్గీయులు తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడి చేసి, పార్టీ ఆఫీసులో కుర్చీలు ఇరగకొట్టడం అలాగే కార్లు తగలబెట్టడం చాలా బాధాకరం మన్నారు. దానికి తోడుగా పోలీసులు కూడా వైసిపి నాయకులు, ఎమ్మెల్యే వంశీ ,ఎంపిటిసిల అనుచరులను వదిలేసి టిడిపి నాయకులను అరెస్ట్ చేయడం కేసులు పెట్టడం పోలీసులు జరిగిన దాడిని పట్టించుకోలేదన్నారు. ఎక్కడా ఆపడానికి ప్రయత్నించలేదని, దాడిలో టిడిపి నాయకులు గాయపడినా వారిపైనే కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తిమ్మయ్య చౌదరి ,చందోలి తిరుపాల్, , సింగం శీను ,హోసూరు సంజప్ప, బిటి.గోవిందు, గుడిసె నరసింహులు, శివ రాముడు, గోపాలయ్య, శ్రీనివాసులు, తిప్పన్న, శ్రీనివాసులు ,మీరాహుస్సేన్,జానకమ్మ,ఆంజనేయులు,సుంకన్న, నౌనేపాటి, సురేంద్ర, రాజు ప్రభ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కొట్టాల వెంకటేశ్వర్లు మాతృ వియోగం

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కొట్టాల వెంకటేశ్వర్లు తల్లి కొట్టాల వెంకటమ్మ (90)మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పత్తికొండ సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, దస్తగిరి, వైసిపి నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎల్ఐసి ఆర్గనైజేషన్ గోపాల్ రెడ్డి, బిజెపి దండి మల్లికార్జున, అట్లా ప్రమోద్ కుమార్ రెడ్డి , కొట్టాల వెంకటమ్మ మృతి దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మండల కమిటీ సభ్యులు భరోసా ఇచ్చారు. సిపిఎం నాయకులు కార్యకర్తలు ఎవరైనా ఇంటి దగ్గరికి వెళితే ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడేవారని తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున సిపిఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లుకు ఫోన్ ద్వారా పరామర్శించారు. సాయంత్రం కొట్టాల వెంకటమ్మ మృతి దేహానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

యూనివర్సిటీ సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 22న నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు అన్నారు. స్థానిక కర్నూల్ నగరం లో గోకరి భవన్ లో కరపత్రాలు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల విద్యార్థులతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మంజు, రసూల్, వీరేంద్ర, లాజర్, మధు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి దాడులకు నిరసన

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి ఉన్మాదులు దాడిచేయడాన్ని కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు ఇన్‌ఛార్జి టిజి భరత్ ఖండించారు. దాడులను ఖండిస్తూ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ కర్నూలు, కోడుమూరు ఇన్చార్జీలు టిజి.భరత్, అపోగు ప్రభాకర్ , పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కర్నూలు విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వల్లభనేని వంశీ ఒక ద్రోహి అని, తెలుగుదేశం పార్టీలో నారా చంద్రబాబునాయుడు భిక్షతో ఎమ్మెల్యే అయిన వల్లభనేని ఈ రోజు కన్న తల్లిలాంటి టిడిపి కార్యాలయాన్ని తగులబెట్టించిన నీచుడనీ అన్నారు. ఇలాంటి వారి గూండాయిజానికి టిడిపి ఎప్పుడూ భయపడదని, నీలాంటి పశువును టిడపి ఒక మనిషిగా గుర్తించినందుకు సిగ్గుపడుతున్నామని అన్నారు. అధికార పక్షం తప్పులను ఎత్తిచూపితే ప్రతిపక్ష పార్టీపై ఇలా భౌతిక దాడులకు పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. పార్టీ కార్యాలయంపై వైసిపి వంశీ అనుచరులు, గూండాలు దాడులకు పూనుకుంటే పోలీస్ అధికారులు వారిని నివారించకుండా ప్రేక్షకపాత్ర వహించారంటే, జగన్ పోలీస్ వ్యవస్థను ఎలా వాడుకుంటున్నారో అర్థమౌతుందన్నారు. ముఖ్యమంత్రికి మీరు వత్తాసుపలుకుతూ వారు చెప్పినట్లు నడుచుకుంటూ చట్టాన్ని, పోలీస్ వ్యవస్థను దిగజార్జవద్దని హితువు పలికారు. ఇప్పటికే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన జగన్ రానున్న రోజులలో ఖచ్చితంగా ఓటమి చెందుతారని అన్నారు. తిరిగి చంద్రబాబు సిఎం అవుతారని, అప్పుడు ఎవరిని ఉపేక్షించరని అన్నారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

టిజి.భరత్, అకెపోగు ప్రభాకర్, పిజి. నర్సింహులు యాదవ్ వై. నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ దాడులను ఎవరు ప్రోత్సాహించినా ప్రజలనుండి తిరస్కారం ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం టిడిపి కార్యాలయాల పై చేస్తున్న దాడులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారికి సమయం వచ్చినప్పుడు ఓటు రూపంలో బుద్ధిచెప్తారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, భయాందోలనలతో ఉన్నారని, అందుకే టిడిపి వారిని కేసుల ద్వారా భయపెట్టి, రౌడీయిజంగా పాలన సాగించాలనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, పోతురాజు రవికుమార్, జె. తిరుపాల్‌బాబు, బి.నందిమధు, కె.పరమేష్, డి. జేమ్స్, పి.హనుమంతరావు చౌదరి, నర్సింహులు, గున్నా మార్క్, రామాంజనేయులు, అధిత్యారెడ్డి, అఖిల్, పెరపోగు రాజు, నాగరాజుయాదవ్, సత్రం రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఎఐసిసి సభ్యులుగా జె లక్ష్మి నరసింహ యాదవ్

అభినందించిన పలువురు కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

లక్ష్మీనరసింహ్మయాదవ్‌ను సన్మానిస్తున్న అభిమానులు

కాంగ్రెస్‌పార్టీ నంద్యాల అధ్యక్షులు జె. లక్ష్మీనరసింహ యాదవ్‌ను ఆ పార్టీ ఎఐసిసి సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కల్లూరు నంద్యాల చెక్‌పోస్టు , పాణ్యం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , సిడబ్ల్యుసి చైర్మన్ సోనియా గాంధి మాజీ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సంస్థగత వ్యవహారాల ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి మాజీ ఎఐసిసి అధ్యక్షులు డాక్టర్ ఎన్ రఘువీరా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ , వారి ఆలోచన మేరకు నన్ను ఎఐసిసి మెంబర్ ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

సిలికా సాండ్ గని లీజులను రద్దు చేయాలి

25న కాలుష్య నియంత్రమండలి కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

సిలికా శాండ్ లీజులను వెంటనే రద్దు చేయాలనే డిమాండుతో ఈనెల 25న కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న, కేతవరం శాఖ కార్యదర్శి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 కాలుష్య నియంత్రణ మండలి ఆఫీసు వద్ద జరిగే ధర్నాను అనివార్య కారణాలవల్ల 25తేదీ శనివారానికి వాయిదా వేయడమైనదని తెలిపారు. ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామంలో 8 వేల సంవత్సరాల క్రితం ఆదిమానవులు సంచరించిన ప్రాంతాన్ని వారు వేసిన చిత్రాలు లిపి చరిత్రను ,రైతుల పొలాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. కంచే చేను మేసినట్లు ప్రభుత్వమే ఆదిమానవులు సంచరించిన ప్రాంతంలో, విమానాశ్రయం సమీపంలో లీజులు మంజూరు చేయడమేంటని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ ప్రాంతాల్లో కన్నమడకల కలవందలపాడు చిన్నా సన్నకారు రైతులు పంటలు పండిస్తూ జీవనం పొందుతున్నారని అన్నారు. ఈ పరిశ్రమ వల్ల దుమ్ము వెదజల్లి కాలుష్యంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈనెల 25 న శనివారం కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి కేతవరం, కన్నమడకల, కలమందలపాడు గ్రామ రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రమోషన్‌కు పైరవి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర పాలక సంస్థలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన జి.శ్రీనివాసులు గూడూరు నగర పంచాయతీ కమిషనర్‌గా పదోన్నతి పై వెళ్లిన సంగతి విధితమే. అదే క్రమంలో ప్రస్తుతం సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.నాగరాజు తనకు కూడా నోషనల్ పదోన్నతి పొందేందుకు అర్హతలు ఉన్నాయని తన అభ్యర్థనను కమిషనర్ కు విన్నవించుకోగా తన సొంత ఖర్చులతో కమిషనర్‌గా పదోన్నతిపై ఖాళీగా ఉన్న నగర పంచాయతీ కమిషనర్ గా వెళ్లేందుకు సమ్మతించినట్లు కర్నూలు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో పాస్ చేయించుకుని పంపడానికి సిద్ధమయ్యారు. ఇతని కన్నా ఎక్కువ సీనియార్టీ ఉన్న వారు ఉన్నప్పటికీ వారు పదోన్నతిపై వెళ్లేందుకు సిద్ధంగా లేరని తమ సిఫారసులో పేర్కొన్నారు. బి.నాగరాజు అభ్యర్థనను కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ వారికి పంపాలని కమిషనర్‌ను కోరగా, కమిషనర్ పంపకపోవడంతో కమిషనర్ సెలవుల్లో ఉన్నప్పుడు అదనపు కమిషనర్‌తో పైరవీలు చేసి పంపినట్లుసమాచారం. ఈ సిఫారసును కమిషనర్ లేని సందర్భంలో అదనపు కమిషనర్ సిఫారసు చేస్తూ పంపడంలో ఆంతర్యం ఏమిటని ఉద్యోగస్తులు చర్చించుకుంటున్నారు. అదనపు కమిషనర్, కమిషనర్ లేని సమయంలో ఇలాంటి పనులు ఎన్ని చేస్తున్నాడో అని గుసగుసలు వినిపిస్తున్నాయి. అర్హతలు ఉన్న ఉద్యోగస్తులు పదోన్నతి పొందాలన్న తపన ఉండడం సహజమే. కానీ అడ్డదారుల్లో లేకుండా నేరుగా పంపుకోవాలని ఉద్యోగస్తులు చర్చించుకుంటున్నారు.

వెన్నపూస గెలుపునకు కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస గోపాల్ రెడ్డి ని గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం కర్నూలు రాయల ఫంక్షన్ హాలులో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస గోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు పట్టభద్రుల ఓటర్లను చైతన్యం చేసి వైసిపికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేశారని ఇంటింటి సంక్షేమ పథకాలు అందించామని ఓటర్లను తెలియజేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కర్నూలు నియోజవర్గం మెజారిటీ ఓటింగ్ శాతం నమోదు అయ్యేలా ప్రతి నాయకుడు, కార్యకర్తలు పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కుమారస్వామిరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రహస్య లీజు సమావేశం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర పాలక సంస్థ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లీజు రహస్య సమావేశం బుధవారం 11 గంటలకు కమిషనర్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న ఏడు మందితో నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్ గత కొన్ని ఏళ్లుగా టీజీ వెంకటేష్ ఆధీనంలో ఉండేది. నగరపాలక సంస్థకు నామమాత్రంగా డబ్బులు చెల్లిస్తూ దండిగా దండుకుంటున్నాడని ప్రస్తుత పాలకమండలి ఈ నిర్ణయము తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఎగ్జిబిషన్ గ్రౌండ్ లీజు తమకే ఉండాలి అంటూ కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. కోర్టులో ఉన్న విషయాన్ని పక్కనపెట్టి రహస్య సమావేశం నిర్వహించి ఎవరికి కట్టబెట్టాలని చూస్తున్నారో అర్థం కావటం లేదు. రహస్య లీజు సమావేశం నిర్వహించడం వల్ల ఇందులో కూడా దరఖాస్తు చేసుకున్న వారి ద్వారా అధిక మొత్తంలో డబ్బులు దండుకునేందుకే అని చర్చలు జరుగుతున్నాయి. ఈ సమావేశం ద్వారా ఎగ్జిబిషన్ గ్రౌండ్ లీజు ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే.

స్థల వివాదానికి సంబంధం లేదు

15వ వార్డు ఇంచార్జ్ కేదార్ నాథ్, ఫిరోజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు పాత బస్టాండ్ లో ఇంతియాజ్ బాష స్థల వివాదానికి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు ఎలాంటి సంబంధం లేదని 13వ వార్డు వైసిపి ఇన్చార్జి కేదార్నాథ్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి.ఫిరోజ్ అన్నారు. సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇంతియాజ్ బాష తనఐదు గుడిసెలను తీసివేసి వేరే గుడిసె వేసుకునే ప్రయత్నంలో ఈ వివాదం చోటుచేసుకుందని, ఈ వివాదానికి కర్నూలు ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కేవలం ఒక మైనారిటీ ఎమ్మెల్యే అయినందువల్ల ప్రతి విషయానికి కర్నూలు ఎమ్మెల్యేను లాగడం సబబు కాదని అన్నారు. ఇటువంటి విషయాలను మీడియాలో దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కోవిడ్ కష్ట సమయాల్లో ప్రతి వాడలో ప్రతి ఇంటింటికి నిత్యవసర సరుకులు అందజేసిన వ్యక్తి కర్నూలు శాసన సభ్యులని, కోవిడ్ తో చనిపోయిన వారి మృతదేహాలకు కూడా అంతక్రియలు చేసిన ఏకైక ఎమ్మెల్యే అని అన్నారు. ఉచిత అంబులెన్స్, శ్వాసతో ఇబ్బంది పడుతున్న వారికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ లను అందజేసిన మహోన్నతుడని తెలిపారు. ప్రతి ఒక్కరి బాగోగులు చూసే వ్యక్తిపై బురద చల్లడం మంచిది కాదని అన్నారు.



అశ్వ వాహన సేవపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి అమ్మవార్లు

తగ్గిన పప్పు శనగ దిగుబడి

- పడిపోయిన ధర
క్వింటా రూ.4500 మాత్రమే
- పెట్టుబడులు అధికం - రాబడి శూన్యం..
- నష్టాలతో అప్పుల బారిన రైతులు

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలో వ్యవసాయం ప్రధాన వనరు. వ్యవసాయాన్ని నమ్ముకొని రైతులు, వ్యవసాయ కూలీలు జీవిస్తున్నారు. మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన పప్పు శగన పంట దిగుబడి సగానికి పైగా పడిపోయింది. కనీసం పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా రైతులు పంటల సాగుకు పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేధనకు గురవుతున్నారు.

మండలంలో పప్పు శనగ పంటను 5,625 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. పప్పు శనగ పైరును సాగు చేసినప్పటి నుండి ఒకవైపు అధిక వర్షాలు, మరోవైపు వివిధ రకాల తెగుళ్లతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు పంట దిగుబడిపై ప్రభావం చూపి పూర్తిగా తగ్గిపోయింది. గతంలో ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్లు దిగుబడి వచ్చేది. ప్రస్తుతం 4 నుండి 5 క్వింటాళ్లు దిగుబడి మాత్రమే వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు కోసం ఎకరాకు సుమారు 20 వేల రూపాయలు ఖర్చు చేశారు. ప్రస్తుతం వచ్చిన అరకొర దిగుబడికి సైతం ధర కూడా ఆశించినంత మేర లేకపోవడంతో నష్టాలు చవిచూడాల్సి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పప్పు శనగ క్వింటా ధర రూ. 4500 పలుకుతుంది. ఈ లెక్కన వేసుకున్నా ఎకరాకు వచ్చే దిగుబడికి ప్రస్తుత ధరకు సరిపోతున్నా రైతు శ్రమంతా వృధా అవుతోంది. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.

కుప్పగా పోసిన పప్పు శనగ ధాన్యం

కొందరి రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉంది. పంటలు ఈ విధంగా వస్తే ఎలా జీవించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పప్పు శనగకు తెలిపిన మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకోవాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పప్పు శనగలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి. ప్రస్తుతం క్వింటా ధర రూ.4,500 పలకడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ప్రభుత్వం తెలిపిన మద్దతు ధర క్వింటా రూ.5300లతో కొనుగోలు చేస్తే రైతుకు కొంతమేర ఊరట లభిస్తుంది.

చంద్రశేఖర్ రెడ్డి, చెన్నంపల్లె గ్రామం రైతు.

ఆశించినంత దిగుబడి రాలేదు

పప్పు శనగ పంట దిగుబడి ఆశించినంత మేర రాలేదు. దీంతో తీవ్రంగా నష్టపోయాం. ఎకరాకు 4 నుండి 6 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి వచ్చింది. ప్రస్తుతం రూ.4500 ధరతో దళారులు కొనుగోలు చేస్తున్నారు. దీనివలన రైతుకు నష్టం వాటిల్లుతోంది. వెంటనే ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలి.

- వీరారెడ్డి, సంఘపట్నం గ్రామం రైతు.

రైతులను ఆదుకోవడంలో వైసిపి విఫలం

వైసిపి రైతు ప్రభుత్వమని చెప్పుకుంటుందే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదు. మండలంలో రైతులు సాగు చేసిన పప్పు శనగ పంట ఆశించినంత మేర దిగుబడి రాకపోవడం, ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. పంట సాగుకు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. వైసిపి ప్రభుత్వం మద్దతు ధర రూ.5300 ప్రకటించినప్పటి కూడా ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. గతేడాది కొనుగోలు చేసినా 5 నెలల నుంచి 6 నెలల వరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం చాలా దారుణం. ప్రభుత్వం ఇప్పటికైనా పప్పు శనగ రైతులను దృష్టిలో పెట్టుకుని మద్దతు ధర ఇంకా కొంత మేర పెంచి వెంటనే కొనగోలు చేసి డబ్బులు త్వరగా ఖాతాలో జమ చేసి ఆదుకోవాలి.

- గూడాల మురళీధర్ రెడ్డి, కునుకుంట్ల టిడిపి నాయకులు.

శ్రీశైలంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

- స్వామి అమ్మవార్లకు అశ్వవాహన సేవ
- వైభవంగా పుష్పోత్సవం, శయనోత్సవం

ప్రజాశక్తి - శ్రీశైలం

మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు మంగళవారం జరిగిన అశ్వవాహన సేవతో ముగిశాయి. ఈ నెల 11న యాగశాల ప్రవేశం చేసి ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపనతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 11 రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, వాహన సేవలు, రాష్ట్రంలోని ప్రముఖ దేవస్థానాల నుండి పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. మహాశివరాత్రి రోజు లింగోద్భవ కాల రుద్రాభిషేకం, పాగాలంకరణ, స్వామి అమ్మ వార్లకు కళ్యాణోత్సవం, మరుసటి రోజు రథోత్సవం, తెప్పోత్సవం, 11వ రోజు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో అశ్వ వాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాన్ని నిర్వహించారు. ఆ తర్వాత పుష్పోత్సవం, శయనోత్సవం కార్యక్రమాలు సంప్రదాయంగా నిర్వహించారు. భక్తుల కోసం శివ దీక్ష శిబిరాలలో, పుష్కరిణి వద్ద,

గ్రామీణ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా కర్నూల్, నంద్యాల జిల్లాలకు చెందిన గ్రామీణ మహిళలకు టైలరింగ్‌లో మార్చి 6 నుండి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ బి.శివప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలకు 18 సం నుండి 45 ఏళ్ల వయసు, చదవడం, రాయడం వచ్చి ఉండాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు నాలుగు ఫొటోలు, రేషన్ కార్డు, ఆధార్, బ్యాంక్ ఖాతా, విద్యార్హత జిరాక్స్ కాపీలతో సంస్థలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు కల్లూరు తహశీల్దార్ కార్యాలయం పక్కన, కెనరా బ్యాంకు, హౌసింగ్ బోర్డు బ్రాంచ్, 9000 10508 సంప్రదించాలని పేర్కొన్నారు.

శ్రీశ్రీ రచనలు శ్రామిక పక్షం

ప్రజాశక్తి - నంద్యాల

శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సాహితీ స్రవంతి నాయకులు, సాహితీ వేత్తలు

శ్రామిక పక్షాన నిలిచి శ్రమ విలువను వివరిస్తూ శ్రీరంగం శ్రీనివాసరావు తన రచనలు సాగించిన మహాకవి అని సాహితీవేత్త కళామురళి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక భగత్ సింగ్ లైబ్రరీలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్‌బుక్ దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కవితా సంపుటి పఠన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామజిక వేత్త, సీనియర్ అడ్వకేట్ బి.శంకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ చిత్రపటానికి సాహితీవేత్త కళామురళి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సాహితీ స్రవంతి జిల్లా నాయకులు మాదాల శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీశ్రీ అంటే విప్లవమని, సమాజ మార్పు కోసం, రుగ్మతలను ఎత్తి చూపుతూ మార్పు కోసం ఉద్యమించాలని చాటి చెప్పారని అన్నారు. సమాజాన్ని దోపిడీ చేసే వర్గం, దోపిడీకి గురయ్యే వర్గంగా విభజించి శ్రమదోపిడిని వివరించారని తెలిపారు. బి.శంకరయ్య మాట్లాడుతూ సమాజంలోని కుళ్ళును కళ్ళకు కట్టినట్లు శ్రీశ్రీ తన రచనల ద్వారా వివరించారన్నారు. శ్రమకు పెద్ద పీట వేసి శ్రామిక విలువను వివరించారని చెప్పారు. దోపిడీ లేని సమాజం కావాలని కోరుకుంటూ అందుకు తిరుగుబాటు చేయాలని తన రచనల ద్వారా ప్రబోధించారని తెలిపారు. శ్రీశ్రీ రచనలు యువతకు ఆదర్శనీయం, అనుసరనీయమన్నారు. నేటి రచయితలు శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకొని సామాజిక మార్పునకు రచనలు సాగించాలన్నారు. ఈ సందర్భంగా 20 మంది మహాప్రస్థానంలోని కవితలు చదివి వినిపించారు. శ్రీశ్రీ రాసిన అభ్యుదయ పాటలను ప్రజాగాయకులు చిన్న బాలహుసేని, రమణ, వీరసేన పాడి వినిపించారు. కార్యక్రమంలో అభ్యుదయవాదులు రామరాజు, మాధవరావు, సురేష్, రామమూర్తి, నాగలింగం, సుబ్బయ్య, వెంకట రెడ్డి, కదిరప్ప, రిటైర్డ్ ఎస్ఐ ఎల్లా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయ పాల డైరీలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సిఐటియు నేతలు డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విజయ పాల డైరీలో అక్రమంగా తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో విజయ పాల డైరీ చైర్మన్ ఛాంబర్ ముట్టడిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు హెచ్చరించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు విజయ పాల డైరీలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బాధిత కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. దీక్షలను సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. రాయలసీమకే తలమానికంగా ఉన్న విజయ పాల డైరీలో యాజమాన్యం అన్యాయంగా 13 మంది కార్మికులను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించిందని అన్నారు. డైరీ అభివృద్ధి చెందిందంటే కార్మికుల శ్రమ ఉందని, అది మరిచి యూనియన్ పెట్టుకుని సమస్యలను పరిష్కారం చేయమని కోరతారనే సాకుతో తొలగించడం దుర్మార్గమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు జోక్యం చేసుకోని కార్మికులను విధుల్లోకి తీసుకునేలా విజయ పాల డైరీ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి పాల డైరీ ముట్టడించేందుకు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు కడప జిల్లా కార్యదర్శి మనోహర్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్, కోశాధికారి వెంకటలింగం మాట్లాడారు. కార్మికులు యూనియన్ పెట్టుకుంటే హక్కులను కల్పించాలని, వేతనాలు పెంచాలని, సమస్యలను పరిష్కరించాలని అడుగుతారని ముందే డైరీ యాజమాన్యం బెదిరించి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కార్మికులను నాలుగు నెలల నుంచి రానివ్వకుండా ఇబ్బందులు పెట్టడం దుర్మార్గమన్నారు. యాజమాన్యం నిర్వాకం వల్ల ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని జిల్లా కలెక్టర్‌కు, లేబర్ అధికారులకు చెప్పినా చూద్దామంటున్నారే తప్ప పరిష్కారం చేయడం లేదన్నారు. ఈ నెల 25వ తేదీలోగా అధికార యంత్రాంగం స్పందించకపోతే పాల డైరీ ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీక్షలలో పాల డైరీ యూనియన్ నాయకులు సుబ్బయ్య, నాగప్రసాదు, ఇస్సాక్, శేఖర్, సుబ్బరాయుడు, కరుణాకర్, సుబ్బారావు, దేవరాజు, కిట్టయ్య, ఈశ్వరయ్యలు కూర్చున్నారు.

నిరాహార దీక్షలను ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు

కాలినడకన యాగంటికి దీక్ష విరమించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, భక్తులు

భక్తి శ్రద్ధలతో శివదీక్ష విరమణ

ప్రజాశక్తి - బనగానపల్లె

యాగంటి మహాశివరాత్రి ఉత్సవ ఉత్సవాల భాగంగా ఐదవ రోజున యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివదీక్ష విరమణ కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. మండల, అర్ధమండల శివదీక్ష చేపట్టిన శివ స్వాములు ఇరుమడి ధరించి పాదయాత్రగా బయలుదేరి యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో విరమించారు. ఈ దీక్ష విరమణలో పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు డైరెక్టర్ కాటసాని రాంభూపాల్ రెడ్డి పాతపాడు వద్ద నుండి పాదయాత్రగా శివదీక్ష స్వీకరించిన భక్తులతో కలిసి దేవస్థానం వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ఇరుముడి ధరించి అక్కడి నుంచి యాగంటి క్షేత్రం చేరుకొని స్వామి సన్నిధిలో దీక్షను విరమించారు. దేవస్థానంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమా మహేశ్వరమ్మ, వారి తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డిలు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం దీక్ష విరమణ చేసేందుకు విచ్చేసిన శివ స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు, భక్తులకు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించేఉమామహేశ్వర నిత్య అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. భక్తులకు ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, కార్యనిర్వణ అధికారి చంద్రశేఖర రెడ్డిలు ప్రత్యేక వసతులను కల్పించారు. కార్యక్రమంలో మంగంపేట శ్రీ కాశిరెడ్డి నాయనా ఆశ్రమం నిర్వాహకులు గణపతి నాయన, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నిత్యాన్నదానసత్రం కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, పాతపాడు గడ్డం వెంకటేశ్వర రెడ్డి, బెడదల చంద్రశేఖర్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, నంది పైపులు రామచంద్రారెడ్డి, జోలాపురం తిరుపాల్, ఆలయ పాలకమండలి సభ్యులు బింగిమళ్ళ హనుమాన్ శెట్టి, యామ చిన్న పుల్లారెడ్డి, సంగు రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కోవెలకుంట్ల డిపోకు రూ.17.46 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - కోయిలకుంట్ల

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోకు రూ.17.46 లక్షల ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 20 వరకు కోవెలకుంట్ల డిపో నుండి శ్రీశైలానికి 70 ప్రత్యేక బస్సులు నడపగా రూ.17.46 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. గతేడాది కంటే రూ.4.19 లక్షలు అదనంగా వచ్చిందన్నారు. డిపోకు మంచి ఆదాయం రావడానికి సహకరించిన ప్రయాణికులకు, డ్రైవర్లకు, కండక్టర్లకు, సూపర్వైజర్లుకు, గ్యారేజ్ సిబ్బందికి, అసోసియేషన్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి

- ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద లేబర్ రిపోర్ట్ ప్రగతి తక్కువగా ఉందని, ఉపాధి కూలీలను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఏపిడి, ఏపీఎంలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్ఆర్ఈజీఎస్, ఇళ్ల నిర్మాణాలు, నాడు-నేడు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దారులు, హౌసింగ్ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో రోజుకు లక్ష మంది కూలీలు హాజరు కావాల్సి ఉండగా కేవలం 43 వేల మంది మాత్రమే పనులకు హాజరయ్యారని, నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. డోన్, బనగానపల్లి, అవుకు, దొర్నిపాడు తదితర మండలాల్లో ప్రగతి తక్కువగా ఉందని వచ్చే వారానికి ప్రగతి తీసుకురాకపోతే సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలకు వెనుకాడమన్నారు. లేబర్ రిపోర్ట్ ప్రతిరోజు సమక్ష నిర్వహించి రోజువారి నివేదికలను తనకు సమర్పించాలని డ్వామా పిడిని ఆదేశించారు. జగనన్న లేఅవుట్లలో ఉగాది నాటికి కేటాయించిన 10,464 ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ ఇంజినీర్లు, ఎంపీడీవోలు, తాసిల్దారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మిడుతూరు, బ్రాహ్మణకొట్కూర్, గోస్పాడు మండలాల్లో షిఫ్టింగ్ పోల్స్, నీటి వసతి తదితర అంశాలలో ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. నంద్యాల, బనగానపల్లి, సిరివెళ్ల, బేతంచర్ల, సిరివెళ్ల, నందికొట్కూరు, పగిడ్యాల, కొత్తపల్లి తదితర మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఆదాయ, కుల ధ్రువీకరణ సర్వేను వేగవంతం చేసి త్వరితగతను పూర్తి చేయాలని ఆదేశించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, డిఇఒ అనురాధ, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

మహా పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు మహా పూర్ణాహుతితో మంగళవారం ముగిశాయి. వేద పండితులు రుద్ర, చండి హోమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డిచే మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలశ ఉద్వాసనలు పలికి కలశ జలాలను కామేశ్వరి సమేత మహానందిశ్వర స్వామి వార్లకు సమర్పించారు. ఆలయంలోని రుద్రగుండం పుష్కరిణిలో త్రిశూల స్నానం నిర్వహించారు. ధ్వజ అవరోహణం కార్యక్రమం, నాకాబలి పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు గంగిశెట్టి మల్లికార్జున రావు, బుసకాని వెంకటేశ్వర్లు, బండి హేమలత, ఏఈఓ మధు, పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాగంటిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

బనగానపల్లె : మండలంలోని ప్రముఖ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో వసంతోత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. దేవస్థానంలో ఉదయం శివదీక్ష విరమణ, సాయంత్రం నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం, ధ్వజ అవరోహణతో ఉత్సవాలు ముగిశాయి. భక్తులకు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ప్రత్యేక అధికారి హరిచంద్ర రెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులను ఏర్పాటు చేశారు.

మహానందిలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న వేద పండితులు, ఇఒ, చైర్మన్ తదితరులు

మార్చి 7న రాష్ట్ర స్థాయి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్చి 7న రాష్ట్రస్థాయి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు అహోబిలం గ్రామ సర్పంచ్ నాసారి వీరమ్మ, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ తెలిపారు. మంగళవారం అహోబిలంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మార్చి 7న పాల పండ్ల సైజు, 8న కేటగిరి విభాగం బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, పుట్టాలమ్మ దేవస్థానం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డిల ఆశీస్సులతో, గంగుల సుదర్శన్ రెడ్డి సారధ్యంలో నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి ఈ పోటీలను ప్రారంభిస్తారన్నారు. 7న నిర్వహించే పాల పండ్ల సైజు ఎద్దుల పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాలుగవ బహుమతి రూ. 10 వేలు, ఐదవ బహుమతి రూ.5 వేలు, ఆరవ బహుమతి రూ.3 వేలు ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ప్రవేశ రుసుం రూ.500 చెల్లించాలన్నారు. 8వ తేదీ జరిగే కేటగిరి విభాగం పోటీలలో విజేతలకు ఆరు బహుమతులు ఉంటాయన్నారు. ప్రవేశ రుసుం రూ.600 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే గంగుల నాని, గంగుల ఫణి కృష్ణారెడ్డి, గంగుల భరత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి (వాసు)లు కార్య నిర్వాహకులుగా వ్యవహరిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9490576799, 8106059800 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. అహోబిలం బ్రహ్మోత్స వాలకు హాజరయ్యే భక్తులకు అన్ని వసతులు అహోబిలం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న నాసారి వెంకటేశ్వర్లు, ప్రసాద్

చేతి పంపులకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

చేతి పంపులకు మరమ్మతులు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ఆలమూరు గ్రామ పంచాయతీలో వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ముందస్తుగా సర్పంచి పాణ్యం లక్ష్మీదేవి, వైసిపి నాయకుడు పాణ్యం నాగేష్ ఆధ్వర్యంలో చెడిపోయిన చేతిపంపులకు మరమ్మతులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి పాములేటి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎరుకలి కాలనీలో 1, ఎస్సీ కాలనీలో 2 చేతి పంపులు చెడిపోయి నీరు రావడంలేదన్నారు. సమస్యను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కొత్త పరికరాలను ఇచ్చారని, మెకానిక్ నాగరాజు ద్వారా రిపేరు చేయించి తాగునీటి సమస్య లేకుండా చేశామన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన : ఆవాజ్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన హరించి వేసి పోలీసు పాలన నడుస్తుందని దీనిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య పాలనను హరించేసి పోలీసుల ద్వారా నియంతృత్వ పద్ధతుల్లో పాలన నడిపించడం సరైనది కాదని తెలిపారు. వైసిపి దుర్మార్గ విధానాలను రాష్ట్రంలోని అన్ని పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ ఖండించాలని కోరారు.

సమాజ సేవతోనే గుర్తింపు

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ : సమాజ సేవతోనే గుర్తింపు ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ సుప్రజ తెలిపారు. మంగళవారం పుచ్చకాయలపల్లె గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో విరమణ పొందిన ఉయ్యాలవాడ అంగన్వాడీ కార్యకర్త త్రిపురమ్మను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రిపురమ్మ చిన్నారుల పట్ల అంకిత భావంతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుందని కొనియాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఇందిరా, దేవమ్మ, బి నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న మండలి విప్ గంగుల

వైసిపి సీనియర్ నేత మృతి

- సంతాపం తెలిపిన మండలి విప్

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని రాంపల్లె గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు తోపుల నరసింహులు (56) మృతి పార్టీకి తీరని లోటని మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నరసింహులు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహులు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,నరసింహ,రామకృష్ణ, మేకల రఘురామయ్య, నరసింహారెడ్డి, వెంకట రామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి : సిఐ

ప్రజాశక్తి - పగిడ్యాల

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకర్ రెడ్డి ముచ్చుమారి పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ముచ్చుమారి పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. గ్రామాలలో ఎవరైనా అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రశాంతమైన జీవనం గడపాలన్నారు. రాజకీయాల నాయకుల మాటలు విని ప్రశాంతమైన జీవితాన్ని జైలు పాలు చేసుకోవద్దని సూచించారు. రాబో యే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టా లని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం రికార్డులను తల తీసేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయాన్ని పాటిస్తున్న సిఎం జగన్

- 1వవార్డు కౌన్సిలర్ కాటేపోగు చిన్నరాజు

ప్రజాశక్తి - నందికొట్కూరు

సామాజిక న్యాయాన్ని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని 1వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాటేపోగు చిన్నరాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన బొమ్మి ఇజ్రాయిల్ మాదిగను ఎమ్మెల్సీగా ప్రకటించి రాష్ట్రంలో ఉన్న మాదిగల గుండెల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయార న్నారు. దేశంలోనే అంబేద్కర్ రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, అందరి మన్ననలు పొందుతున్నారని, బడుగు బలహీన వర్గాలైన బీసీ,ఎస్సీ, ఎస్టీలకు 14 ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించడం పట్ల ఆ వర్గాలపై ఉన్న ప్రేమను మరోసారి ముఖ్యమంత్రి చాటుకున్నారన్నారు. ఈసందర్భంగా చిన్న రాజు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో బైర్లూటి వైద్యాధికారి డాక్టర్. పవన్ కుమార్, దంత వైద్యురాలు డాక్టర్. అనుపమ విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. దంత సంరక్షణ, దంత పరిశుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరస్వతి, వసతి గృహ నిర్వహకులు శ్రీరాములు, స్టాఫ్ నర్స్ తులసి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

రవీంద్రారెడ్డిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - బేతంచెర్ల

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ మురళి కృష్ణ, మండల సచివాలయం కన్వీనర్ తిరుమలేశ్ రెడ్డి, బేతంచెర్ల పట్టణంలోని కళాశాలలు ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులను పట్టభద్రులను కలిసి ఓటర్లను మంగళవారం నాడు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గురు మాన్ కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ కుమార్ రెడ్డి మురళీధర్ రెడ్డి వలి భాష అజాం రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోరమాండల్ పురస్కారానికి కొణిదెల విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి - నందికొట్కూరు

మండలంలోని జడ్పి ఉన్నత పాఠశాల కొణిదెల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులు పూజిత, దీపికలు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి గర్ల్ చైల్డ్ స్కాలర్షిప్ స్కీమ్‌కు ఎంపికయ్యారని పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఖాజా హుస్సేన్ తెలిపారు. కర్నూలు నగరంలోని స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ గ్రోమోర్ వైస్ ప్రెసిడెంట్ జివి. సుబ్బారెడ్డి, డిఈఓ డాక్టర్ వి.రంగారెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ బి. యల్. వరలక్ష్మి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, నగదు స్కాలర్షిప్‌లను అందుకున్నారు. కోరమాండల్ కంపెనీ వారికి విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ గైడ్ టీచర్ పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రసంసిస్తున్న కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఏసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ లు నాయకులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని సుదర్శన్ వర్మ భవన్ నందు సిపిఎం పట్టణ కమిటీ సమావేశం డి. రామ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కిన బిజెపి హామీని గాలికొదిలేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అయిన బిఎస్ఎన్ఎల్, రైల్వే, నౌకా, విమానా యానం వంటి సంస్థలను అంబానీ, ఆదాని వంటి పెట్టుబడి శక్తులకు అప్పజెప్పడమమే కేంద్రం పని పెట్టుకుందన్నారు. విద్యుత్, డీజిల్, పెట్రోల్ గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల పైన అధిక భారం మోపడం దారుణమన్నారు. ఈ దేశం లో ముస్లిం, మైనారిటీ ఇతర ప్రజలపై దాడులు అధికమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎంపీలతో పార్లమెంటు సమావేశంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే పుర ప్రజల సమస్యలు పరిష్కరించక పోగా ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం పన్నుల పేరుతో వసూలు చేస్తోంది కానీ ప్రజల కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మంజుల, మీనాక్షమ్మ, ఎస్. స్వాములు, ఏ. సురేంద్ర, జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం

పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ మండలంలోని చిన్నవాగునుండి పెద్దగా వాగు లోనికి వడ్ల రామాపురం గ్రామ బీటి రోడ్డు సైడ్ నుండి కాలువ తీసి సాగునీరు అందిం చాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఏపీ రైతు సంఘం మండల కమిటీ సమావేశం కురుకుంద మా బాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పలుమార్లు ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. దాదాపు 400 ఎకరాలకు సాగునీరు అందించే ఈ చిన్న పనిని చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. గతంలో రైతులు ఈ ప్రాంతపు కౌలు రైతులు ఆందోళనలు నిర్వహించాలని స్పందన కార్యక్రమంలో అర్జీలు సైతం ఇచ్చారన్నారు. ఇరిగేషన్ అధికారులు తూతూ మంత్రంగా ఈ కాలువకు సంబంధించిన ఎస్టిమేషన్ వేసి అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఈ కాల్వ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో పాటు ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, రైతు సంఘం నాయకులు కే రాముడు, ఆదినారాయణ, అంబయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా వీరన్న, సహాయ కార్యదర్శులుగా కృష్ణమోహన్, అధ్యక్షులుగా మహబూబ్ బాషాలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్

వైసిపి పాలనకు రోజులు దగ్గరపడ్డాయి : టిడిపి

ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూర్

వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని టిడిపి నాయకులు అన్నారు. పట్టణంలోని టిడిపి 15వ వార్డ్ ఇంచార్జ్ గోవర్ధనగిరి ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దిలేటి, అడ్వకేట్ జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి, కళాకర్, ఎల్లీశ్వర్ రెడ్డి వెంకటేష్ అప్సర బాష, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండల పరిధిలోని మరి కుంట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, మండల నాయకులు చంద్రశేఖర్ చౌదరి, షేక్షావలి చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓడించాలని అన్నారు. టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ మాధవ్, మాజీ ఎంపీటీసీ జాకిరుల్లబేగ్ సుధాకర్ చౌదరి, బుగ్గాను పల్లి రమేష్, పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు కొత్తపల్లి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపల్లి

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కొత్తపల్లి విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు మురళి నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దుష్యంతు కుమార్ ఈనెల14వ తేదీ నుంచి 16 వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన అండర్ 14 వాలీబాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పోటీల్లో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయునికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయిలో ఎంపికైన విద్యార్థి అక్కడ మంచి ప్రతిభ కనబరిచి ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందనలు తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థి జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

తూనికలు కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు

- సమాచారం తెలిసి దుకాణాలు మూసేసిన వైనం - చాగలమర్రిలో దుకాణదారులకు ఎందుకంత భయం...?

తనిఖీ చేస్తున్న తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టరు ఖాజావుసేన్

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో తూనికలు కొలతలశాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టరు ఖాజాఉసేన్ ఆధ్వర్యంలో చాగలమర్రి పట్టణంలో తనిఖీ చేపట్టారు. స్థానిక ముత్యాలపాడు బస్టాండు ఆవరణలో ఐదు చోట్ల తనిఖీ చేపట్టగా మూడు చోట్ల సక్రమంగా లేక పోవడంతో జరిమానాలు వేయడం జరిగిందని తెలిపారు. దుకాణాల్లో సరైన నిబంధనలు పాటించని వారు, కాటాలకు, లైసెన్సులు లేని వారికి జరిమాన విధించడం జరిగిందని వివరించారు. అధికారులు చాగలమర్రిలో తనిఖీ చేస్తుండడం తెలుసుకొని వెంటనే దుకాణాలన్నీ మూతవేసేశారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ హనుమాన్ సింగ్ పాల్గొన్నారు.

తనిఖీతో దుకాణాలు మూసివేత ఎందుకంత భయం ?

చాగలమర్రి పట్టణంలో తూనికలు కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) అధికారులు తనిఖీలు చేపట్టారు. కేవలం రెండు మూడు కిరాణా దుకాణాలు తనిఖీ చేయడంతో సమాచారం తెలుసుకుని మిగిలిన దుకాణ దారులు వారివారి దుకాణాలను మూసేశారు. చాగలమర్రి పట్టణంలో కిరాణా దుకాణ దారులకు ఎందుకంత భయం అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి తప్పు, మోసాలు చేయకపోతే దుకాణాలు ఎందుకు మూసేస్తున్నారని. చర్చించుకుంటున్నారు. తూనికలు కొలతల శాఖ అధికారులు రెండు మూడు దుకాణాల్లో తనిఖీలు చేసి, ధరల విషయంలో తేడాలు ఉన్నాయని: తెలుసుకోవడం, ఎమ్మార్పీ, కాటాలలో తేడాలు ఇలా లొసుగులు తెలుస్తుండడంతో కిరాణా దుకాణాల సంఘం అధ్యక్షుడు వెంటనే అధికారి వద్దకు చేరుకుని మంతనాలు జరిపినట్లు తెలిసింది. ప్రజలకు మోసం చేయకపోతే దుకాణాలు తెరిచి ఉంచవచ్చుకదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు..

పార్టీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య : టిడిపి

ప్రజాశక్తి - ఆత్మకూర్

గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేసి, కారుకు వైసిపి నేతలు నిప్పు పెట్టడం హేయమైన చర్య అని టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో స్పందించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాల దాడిని, వాహనాలను తగులబెట్టిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్టు శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు, మాజీ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవేళ్ళ మురళి, శ్రీశైలం నియోజకవర్గ కన్వీనర్ బన్నూరు రామలింగ రెడ్డి, మాజీ శ్రీశైల దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు వంగాల శివ రామిరెడ్డిలు అన్నారు. మంగళవారం ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని అన్నారు. జగన్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి విఫలం చెందారని, రాబోయే ఎన్నికల్లో బుడ్డా రాజశేఖర రెడ్డిని గెలిపించుకుకో వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల అధ్యక్షులు బెంజ్మేన్, ఆత్మకూరు మండలం అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, వెలుగోడు మండలం అధ్యక్షుడు అన్నారపు శేషిరెడ్డి, క్లస్టర్ ఇంఛార్జిలు శ్రీనివాస రెడ్డి, మల్లికార్జున రెడ్డి, షహబుద్దిన్, మల్లేశ్వర రెడ్డి, లింగా రెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు అబ్దుల్లాపూరం బాషా, ఫకద్దిన్, నాయకులు కృష్ణాపురం శివా రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి శ్రీశైల నియోజవర్గ పరిశీలకుడు మురళి

పుస్తకాలను చూపుతున్న విద్యార్థినీలు

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల అకాడమీ పాఠశాలలో మంగళ వారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీ లత హాజరై మాట్లాడారు. మాతృ భాషను రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడు కోగలమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో.. : బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్‌లో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో మాతృ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రవీంద్రనాథ్, మాధవీలత, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, తెలుగు పండితులు అన్నెం శ్రీనివాసరెడ్డి, రచయిత కొప్పుల ప్రసాద్,కవి నీలకంతమాచారి పాల్గొన్నారు. తెలుగు ఉపాధ్యాయులు శారదమ్మ, సురేష్ బాబు, ఉపాధ్యాయ బందము పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో : డాక్టర్ రామలింగారెడ్డి మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలో 'తెలుగు భాషా వికాసం – మన బాధ్యత' అంశంపై సాహితీ సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు నేతత్వంలో నిర్వహించిన ఈ సదస్సుకు మాతృభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ హయగ్రీవాచారి, సూరన సార్వసత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు, సాహితీస్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి తెలుగు ఉపన్యాసకులు రామ్మోహన శర్మ, అన్నెం శ్రీనివాసరెడ్డి మాబుబాషా, విశ్రాంత అధ్యాపకులు రామకష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆళ్లగడ్డ కమిటీ కార్యదర్శి అమీర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని ఐడిఎస్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ లింగారెడ్డి, అరుణోదయ స్కూల్ హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ తదితరులు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు సంజీవ రాయుడు, షేక్షావలిని అమీర్ భాష ఘనంగా సన్మానించారు. **రుద్రవరం :** రుద్రవరం ఆదర్శ పాఠశాల లో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన, తెలుగు ఉపాధ్యాయులు జాన కిరణ్ కుమార్, ఎన్.వెంకట రమణ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. **సంజామల :** అమ్మ ప్రేమలా స్వచ్ఛమైనది తెలుగు అని, అమృతం కంటే తీయనైనది తెలుగు భాష అని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలుగు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునీత, ముఖ్యఅతిథిగా కర్నూలు నుండి విచ్చేసిన ప్రముఖ వ్యాఖ్యాత, రచయిత, కవి,రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడు ఎస్ఎండి ఇనాయతుల్లా సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. ఈ సదస్సులో సదస్సు సంచాలకులు డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రఘుపతి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మాధవి లత

నందికొట్కూరు: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సునీత

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపి బలోపేతానికి, విజయానికి గృహ సారథులు కృషి చేయాలని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో మంగళవారం నంద్యాలలో గృహ సారథులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి దిశా నిర్దేశం, బాధ్యతలు, తదితర అంశాలపై విశ్లేషణ చేశారు. కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర ఎపి ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్, పామ్ షావలి, కౌన్సిలర్లు, నాయకులు, కో ఆప్షన్ సభ్యులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాలు

సమస్యలపై పోరాడే పోతుల నాగరాజుని గెలిపించండి : ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

సమస్యలపైన నిరంతరం పోరాడే పోతుల నాగరాజు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి చేస్తున్నారని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఏపీ వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, పూర్వపు ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్, ఉద్యోగ, ఉపాధ్యాయ పట్టభద్రులను కోరారు. మంగళ వారం మండలంలోని గోకవరం లింగాపురం బట్టు వారి పల్లి గుమ్మడ పురం తదితర గ్రామాలలో పోతుల నాగరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడైన పోతుల నాగరాజు ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి సామాజిక సేవకే అంకితమయ్యారు.

మాట్లాడుతున్న నాయకులు

బండి ఆత్మకూర్ : ఎమ్మెల్సీగా డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ రత్నమయ్య, వ్యకాసం కార్యదర్శి డేవిడ్, అధ్యక్షుడు సుబ్బ రాయుడు ఆధ్వర్యంలో ఈర్నపాడు గ్రామంలో సిపిఎం ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు బాల హుస్సేన్‌తో కలిసి ప్రచారం చేశారు. అనంతరం గ్రామంలోని గ్రామ సచివాలయం, జడ్పి ఉన్నత పాఠశాలలో పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఏసేపు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజేష్, జన విజ్ఞాన వేదిక నాయకులు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సోషలిస్టు సమాజం స్థాపనే లక్ష్యం : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

మాట్లాడుతున్న మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరసింహ , చిత్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభుయలు ఎం నాగేశ్వర రావు, తదితరులు

పెట్టుబడిదారి వ్యవస్థను కూల్చివేసి సోషలిస్టు సమాజాన్ని స్థాపించడమే సిపిఎం లక్ష్యం అనిమాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరసింహ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం కార్యకర్తల సమావేశం కె భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడుదారి వ్యవస్థకు ప్రత్యామ్నయం సోషలిస్టు సమాజమే ప్రజలకు ప్రత్యామ్నాయమని కారల్ మార్క్స్, ఎంగెల్స్ కమ్యూనిస్టు ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలిపారు. పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్న దేశాల్లో అధిక ధరల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగిపోయి, నిరుద్యోగ సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. భారత్‌లో కూడా బిజెపి ప్రభుత్వం పెట్టుబడుదారులను పెంచిపోసిస్తోందన్నారు. వీటి మూలంగా దేశంలో నిరుద్యోగం, పేదరికం, పౌష్టికాహార లోపం రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు పి వెంకటేశ్వర్లు, పి పకీర్ సాహెబ్, ఓబ్లేసు, బేస్తరాజు, శ్రీనివాసులు, సోడా బిబి రంగమ్మ, హుస్నమ్మ, రామకృష్ణ, గోపాల్, నాగన్న, వెంకటేశ్వర్లు, రాము, లింగస్వామి, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 168/2021

1) భజంత్రి నాగేశ్వరరావు
అలియాస్ మంగళి నాగేశ్వరరావు
తండ్రి బాలన్న,
వయస్సు 55 సం॥లు,
ఇంటి నెం.9-9-34,
లింగందిన్నె రోడ్డు,
R/o ఆళ్ళగడ్డ (టౌన్) (మండలం),
కర్నూలు జిల్లా. ...వాది

-Vs-

1) అరెల్ల. వెంకటేశ్వర్లు
తండ్రి సుబ్బరాయుడు,
వయస్సు 45 సం॥లు,
ఇంటి నెం.8-4-9/ఎ,
వెంకటేశ్వర సైకిల్ మార్టు,
టీచర్ బాలిరెడ్డి వీధి,
సామెల్ కాంప్లెక్స్ దగ్గర,
R/o ఆళ్ళగడ్డ (టౌన్) (మండలం),
కర్నూలు జిల్లా. ...ప్రతివాది

నోటీసు

మా కక్షిదారు (వాది) అయిన ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ప్రతివాది అయిన ఎ.వెంకటేశ్వర్లు అను మీపై ప్రాంసరి నోటు బాకీ రాబట్టుటకు దావా దాఖలు చేసియున్నారు. కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపియున్నారు. తీసుకొనక కాలయాపన చేయుచునందు వలన కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు వేసియున్నారు. పై దావాలో మీకు ఈ నెల అనగా 27-02-2023 తేది ఉ॥ గం॥ 10.30 ని॥లకు వాయిదా కలదు. ఆ రోజు మీరు గానీ మీ తరపు లాయరు ద్వారా గానీ వచ్చి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెను. లేని యెడల కేసు (దావా) మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 27-02-2023
ఉ॥ గం॥ 10.30 ని॥లకు

ఇట్లు
జి.దాదాపీర్ B.A,LLB,
న్యాయవాది,
ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా.
సెల్ : 9985377278